మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

కార్యకర్తలకు అండగా ఉంటాం

● రాష్ట్ర పర్యాటక, ఆబ్కారి శాఖమంత్రి శ్రీనివాస్‌గౌడ్

పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 25 ప్రభాతవార్త: టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి అండగా ఉంటానని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బిజెపి పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు రాష్ట్రంలో మత కలహాలు సృష్టిస్తున్న పార్టీలో మేము ఉండబోము, సీఎం కెసిఆర్ నాయకత్వంలో పని చేస్తామని ముందుకు వచ్చిన హన్వాడ మండలం బిజెపి నాయకులు గురువారం మంత్రి సమక్షంలో టిఆర్ఎస్‌లో చేరారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన అనేకమంది నాయకులు కూడా టిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఆయా పార్టీలకు రాజీనామా చేసి టిఆర్ఎస్‌లో చేరిన కార్యకర్తలను సాదరంగా ఆహ్వానించి టిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత ఇంటిపై బిజెపి నాయకులు, కార్యకర్తలు చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే టిఆర్ఎస్ పార్టీ తగిన గుణపాఠం చెబుతుందని హెచ్చరించారు. సీఎం కెసిఆర్ కుటుంబంపై సిబిఐ, ఈడి కేసులు పెడతామని చేస్తున్న బెదిరింపులకు తాము భయపడేది లేదని స్పష్టం చేశారు. టిఆర్ఎస్ పార్టీలో నాయకులకు, కార్యకర్తలకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు.

పింఛన్ కార్డుల పంపిణీ పకడ్బందీగా చేపట్టాలి

● మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 25 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ జిల్లాకు నూతనంగా మంజూరైన ఆసరా పెన్షన్ కార్డుల పంపిణీ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాలతో పాటు, మహబూబ్‌నగర్ జిల్లాకు కూడా కొత్తగా ఆసరా పెన్షన్లను మంజూరు చేసిందని, తక్షణమే ఈ పెన్షన్ కార్డులను పంపిణీ చేసేందుకు పక్కాగా ప్రణాళిక రూపొందించాలని అన్నారు. రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్ గౌడ్ ఆమోదంతో పెన్షన్ కార్డుల పంపిణీకి షెడ్యూల్ రూపొందించాలని, అలాగే సంబంధిత ఎమ్మెల్యేలకు ముందుగా సమాచారాన్ని తెలియజేసి షెడ్యూల్‌ను రూపొందించాలని వారిని ఈ పంపిణీ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని, స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడిఓలను ఆదేశించారు. పెన్షన్ కార్డుల పంపిణీ విషయమై ప్రత్యేక అధికారులు మండల స్థాయిలో ఎంపిడిఓ, ఎంపిఓ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేసుకోవాలని, ఆయా గ్రామాల వారిగా పెన్షన్ కార్డుల పంపిణీకి షెడ్యూల్ రూపొం దించాలని అన్నారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి ఆర్డీఓను, జడ్చర్ల నియోజకవర్గానికి జడ్పీ సీఈఓను, దేవరకద్ర నియోజకవర్గానికి జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారిని ప్రత్యేక అధి కారులుగా నియమించినట్లు ఆయన వెల్లడించారు.పెన్షన్ కార్డుల పంపిణీ సందర్భంగా అవసరమైన స్టేజ్ ఇతర ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.పెన్షన్ కార్డుల పంపిణీకి సంబంధించి సమాచారాన్ని ప్రతి రోజు ప్రభుత్వానికి నివేదించాల్సి ఉంటుందని, అందువల్ల నివేదికల సమర్పణ విషయంలో నిర్లక్ష్యంగా ఉండవద్దని అన్నారు. పెన్షన్ కార్డుల పంపిణీలో స్థానిక ప్రజా ప్రతినిధులను కూడా భాగస్వాములను చేయాలని ఆదేశించారు. పెన్షన్ కార్డులు పంపిణీ చేసే ముందు మరోసారి జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి పంపిణీ చేప ట్టాలని, ఎట్టి పరిస్థితుల్లో అనర్హులు జాబితాలో ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. ఈ విడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, మండలాల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు ఉన్నారు.

ధరణి సమస్యలు పరిష్కరించాలి

- రిపోర్టులను సకాలంలో పంపించాలి: గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

గద్వాల,ఆగస్టు 25 ప్రభాతవార్త: ధరణి సమస్యలు చాలా వరకు పెండింగ్‌లో ఉన్నాయని, మండలాల వారిగా వాటిని పరిష్కరించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి తహసిల్దార్‌లను ఆదే శించారు. ధరణి రిపోర్టులు పంపించేటప్పుడు తహసిల్దార్లు చొరవ తీసుకుని, కారణాలను పరిశీలించి పంపించాలని సూచించారు. కలెక్టరేట్ సమావేశపు హాలులో బుధవారం అన్ని మండలాలతహసిల్దార్‌లతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిఎల్ఎమ్స్, సక్సేషన్స్, మ్యూటేషన్లు, పిఓపి పెండింగ్ ఫైల్స్ అన్నింటిని క్లియర్ చేయాలన్నారు. తహసిల్దార్లు ప్రణాళిక ప్రకారం ప్రతిరోజు లక్ష్యాన్ని నిర్దేశించుకుని పూర్తి చేయాలని సూచించారు. ధరణి దరఖాస్తులు వచ్చినవి వచ్చినట్లు చేసి పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మండలాల వారిగా పెండింగ్‌లో ఉన్న వాటి వివరాలను సేకరించారు. ఎన్నికలకు సంబంధించి గరుడ యాప్ ద్వారా ఆధార్ నమోదు అన్ని మండలాల్లో పూర్తి చేయాలని, బూత్ లెవల్ అధికారులు, సూపర్‌వైజర్లతో సమావేశం ఏర్పాటు చేసి ప్రతిరోజు ఎన్ని చేస్తున్నా రనేది రిపోర్టు తీసుకోవాలన్నారు. ఆధార్ నమోదు చేసేటప్పుడు, వారి ఫోన్ నంబర్లు, పూర్తి సమాచారం కరెక్ట్‌గా ఉందో లేదో తప్ప నిసరిగా బూత్ లెవల్ అధికారులు చెక్ చేసుకోవాలన్నారు. మండలాల్లో కొన్నిచోట్ల రిజెక్ట్ చేసి ఉన్నాయని, వ్యక్తి గతంగా వెళ్లి పరిశీలించాలని సూచించారు. సమావేశంలో సి సెక్షన్ సూపరిం టెండెంట్ రాజు, మదన్ మోహన్, అన్ని మండలాల తహసిల్దార్లు పాల్గొన్నారు.

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల రీడిజైన్ పేరుతో కల్వకుర్తికి నష్టం వాటిల్లకూడదు

- తెలంగాణ జన సమితి అధినేత, ప్రొఫెసర్ కోదండరాం

పైలాన్‌ను పరిశీలిస్తున్న తెలంగాణ జన సమితి అధినేత, ప్రొఫెసర్ కోదండరాం

కల్వకుర్తి, ఆగస్టు 25, ప్రభాతవార్త: పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల రీడిజైన్ పేరుతో కల్వకుర్తికి నష్టం వాటిల్లకూడదని, కృష్ణానది జలాల్లో తెలంగాణ వాటా తేల్చాలని, కృష్ణా, గోదావరి జలాలపై కేంద్ర ప్రభుత్వ పెత్తనం విరమించుకోవాలని తెలంగాణ జన సమితి అధినేత, ప్రొఫెసర్ కోదండరాం పేర్కొన్నారు. గురువారం కల్వకుర్తి నియోజకవర్గ కేంద్రానికి తెలంగాణ జన సమితి అధినేత, ప్రొఫెసర్ కోదం డరాం విచ్చేసి కేఎల్ఐ పైలాన్‌ను సందర్శించి మాట్లాడారు. పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు పేరుతో 203 జీవో ద్వారా ఆంధ్ర సీఎం జగన్ పట్ట పగలు జలదోపిడి చేస్తుంటే ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజా ప్రతినిధులు చోద్యం చూస్తున్నారని ఎద్దేవా చేశారు. కరువు, పేదరికం వలసలతో అల్లాడుతున్న పాలమూరు జిల్లా రైతాంగానికి న్యాయం చేయాల్సిన ప్రభుత్వాలు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పనులు నత్తనడకన, నల్లమట్టి అవి నీతిలో మునిగిపోయారని, దీనిపై న్యాయ విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కృష్ణా, గోదావరి జలాలపై కేంద్రం గెజిట్ రద్దు చేయాలని సూచించారు. నిలిచిపోయిన కేఎల్ఐ పనులకు ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించి పూర్తి స్థాయిలో పనులు పూర్తి చేసి కేఎల్ఐ చివరి ఆయాకట్టు వరకు రైతులకు ప్రభుత్వం నీరందించే చర్యలు చేపట్టాలన్నారు. కేఎల్ఐ కాల్వల్లో గుర్రములు కోల్పోయిన రైతులకు భూ నష్ట పరిహారం చెల్లించి వారిని ఆదుకోవాల న్నారు. కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ సదానందంగౌడ్, అచలపక్షం సభ్యులు ఆంజనేయులు, జగన్, శ్రీకాంత్‌రెడ్డి, యాదయ్య, తిరుపతి,శ్రీనివాస్, హుస్సేన్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

మొబైల్ షాపును ప్రారంభించిన మార్కెట్ ఛైర్మన్

గద్వాల,ఆగస్టు 25 ప్రభాతవార్త: మల్దకల్ మండల కేంద్రంలోని బస్టాండ్‌లో స్నేహ మొబైల్ షాప్‌ను గద్వాల వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ రామేశ్వరమ్మ కురుమన్న ప్రారంభించారు. పాస్టర్ రవిశంకర్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా ఛైర్ పర్సన్, నిర్వాహకులు లక్ష్మణ్, లాలన్నలకు శుభా కాంక్షలు తెలిపారు.షాపు యజమానులు ఛైర్మన్ దంపతులతో పాటు అలాగే పాల్వాయి సర్పంచ్ శివరాంరెడ్డిలనుశాలువా, పూలమాలలతో సత్కరించారు. కార్యక్ర మంలో పాల్వాయి ఉపసర్పంచ్ రంజిత్, టిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, తెరాస నాయకులు ఏసురత్నం,ఆంజనేయులు, జీవరత్నం, ప్రసాద్ పాల్గొన్నారు.

పల్లెనిద్రలు చారిత్రాత్మకం

◆ సాగునీటి రాకతో వలసలు తగ్గాయి ◆ మన తండాలో మన రాజ్యం..
◆ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

గిరిజన మహిళ సమస్యలు వింటున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

ఖిల్లాఘనపురం,ఆగస్టు 25 ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారంలో ఇతరులకు ఆదర్శంగా నిలవడానికి వజ్రసంకల్ప పల్లెనిద్ర లు ఉపయోగకరంగా ఉండాలని గురువారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆకాక్షించారు. ప్రజల భాగస్వామ్యం పెంచడం వారి సమస్యల పరిష్కారం కోసమే పల్లెనిద్రలు చారిత్రాత్మకం కావాలని అన్నారు. మండల పరిధిలోని ఆముదంబండ తాండాలో పల్లెనిద్ర చేసిన అనంతరం మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. తాండావాసుల సమస్యలు తెలుసుకొని పరిష్కార దిశగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సాగునీటి రాకతో తాండాలలో వలసలు తగ్గాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం 8 ఏళ్లుగా పల్లెనిద్రలు నిర్వహిస్తూవస్తూమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పల్లెనిద్రలు ఉపయోగపడ్డాయని పేర్కొన్నారు. కర్లెతాండా మీదుగా బలిజపల్లి అటవీ మార్గంగా రోడ్డు వేసినట్లు తెలిపారు. కరెంట్ సమస్యలు తీర్చేందుకు సబ్ స్టేషన్ ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. సాగునీటి కోసం రూ.76.19 కోట్లతో కర్లెతాండా ఎత్తిపోతల పథకం సాధించి తాండాలను సస్యశ్యామలం చేయడానికి కృషి చేస్తామన్నారు. గిరిజనుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని కర్లెతాండాకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఆముదంబండ తాండాలో గిరిజన భవనంకు త్వరలో నిర్మాణం చేస్తామని అన్నారు.గ్రామ అభివృద్ధికిప్రతినెల ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రైతు బంధు కింద తాండాలో 185 మంది రైతులకు ఈవానా కాలం రూ.25.51 లక్షలు వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు. వివిధ కారణాలతో మరణించిన నలుగురు రైతులకు వారి కుటుంబాలకు రైతు భీమా కింద ఒక్కొక్కరికి రూ.5లక్షల సాయం అందినట్లు పేర్కొన్నారు.27 మందికి కళ్యాణలక్ష్మి కింద రూ.1.116 అందజేసినట్లు వివరించారు. 27 మందికి కేసీఆర్ కిట్ అమ్మఒడి పథకం అందాయని రూ.32 లక్షలతో మిషన్ భగీరథ కింద తాగునీటి సౌకర్యం, రూ.7లక్షలతో మిషన్ కాకతీయ కింద చాత్రకుంటకు మరమ్మతులు చేపట్టినట్లు వివరించారు.తెలంగాణ రాష్ట్రంలో గ్రామాలముఖ చిత్రం సంపూర్ణంగా మారిపోయిందని పేర్కొన్నారు. రాష్ట్ర ఏర్పాటు మూలంగా తాండాలు గ్రామ పంచాయితీలు అయ్యాయని సీఎం కేసీఆర్ గిరిజనుల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. మన తాండాలో మన రాజ్యం అన్న గిరిజనుల కల నెరవేరిందని తాండా వాసుల హర్షధ్వనాల మధ్య ప్రకటించారు. తాండాలను మీరే అభివృద్ధి చేసుకునే అవకాశం లభించిందని తెలిపారు. గత ఎన్నికలకు ముందు ముంబాయి వెళ్తే దాదాపు 4వేల మంది గిరిజనులు సమావేశానికి వచ్చారు. ఇటీవల మళ్లీ ముంబాయి వెళితే 1500 మంది మాత్రమే కనిపించారని సాగునీటి రాకతో వలసలు తగ్గాయని వారు చెప్పడం సంతోషం కలిగించిందని పేర్కొన్నారు. గిరిజనుల ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమ్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణానాయక్,సర్పంచ్ మన్ని,తెరాస నాయకులు మన్నెంగౌడ్, రమేష్, తాండా వాసులు తదితరులు పాల్గొన్నారు

గర్భిణీల రక్తహీనత సమస్యను ఆదిలోనే గుర్తించాలి

● ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లతో పాటు మెడికల్ ఆఫీసర్లు పకడ్బందీగా బర్త్‌ప్లాన్ చేయాలి
● రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ శ్వేతా మహంతి
● ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు చర్యలు
● ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

పిహెచ్‌సి సిబ్బందితో, పాఠశాల సిబ్బందితో మాట్లాడుతున్న రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ శ్వేతా మహంతి

అచ్చంపేట అర్బన్,ఆగస్టు 25 ప్రభాతవార్త: గర్భిణీలు రక్తహీనత సమస్యను ఆదిలోనే గుర్తించి డెలివరీ అయ్యే సమయానికి సుఖప్రసవం అయ్యే విధంగా ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లతో పాటు మెడికల్ ఆఫీసర్లు పకడ్బందీగా బర్త్‌ప్లాన్ చేయాలని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ శ్వేతా మహంతి ఆదేశించారు. గురువారం అచ్చంపేటలోని ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి అచ్చంపేట కమ్యూనిటి హెల్త్ సెంటర్‌లో అందరు ప్రోగ్రాం ఆఫీసర్లతో సమీక్ష నిర్వహించారు. 8 నుండి 10వ తరగతి విద్యార్థులకు కంటి సమస్యలను గుర్తించి తగిన వైద్యం అందించేందుకు చేపట్టిన జాతీయ అంధత్వ, దృష్టి లోపం నివారణ కార్యక్రమం తీరు తెన్నులను పరిశీలించారు. కంటి సమస్యలు గుర్తించడానికి ఎలాంటి సాంకేతిక యంత్రాలు ఉపయోగిస్తున్నారు, వాటిని ఒకచోటు నుండి మరొక చోటికి ఎలా తరలిస్తున్నారు, రోజుకు ఎంత మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు, ఎలాంటి సమస్యలు వస్తున్నాయో ఆర్‌బిఎస్‌కె సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు కంటి సమస్యలు ఉన్న ఎంత మంది విద్యార్థులను గుర్తించారు. వారికి ఎలాంటి చికిత్సలు చేశారని ప్రశ్నించారు. అచ్చంపేటలోని వివిధ పాఠశాలల్లో పరీక్షలు నిర్వహించి 30 నుండి 40 మందిని గుర్తించామని, వారికి అద్దాలు సరఫరా చేయాల్సి ఉందని కమిషనర్‌కు వివరించారు. ఆర్‌బిఎస్‌కె ప్రోగ్రాం ఆఫీసర్ ఇచ్చిన సమాధానంపై కమిషనర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కంటి సమస్య ఉన్నట్లు గుర్తించి పిల్లలకు పూర్తి వైద్యం అందేంత వరకు ఫాలో చేయాలని సమస్య గుర్తించి వదిలేయడం కాదని ఆదేశించారు. అనంతరం అచ్చంపేట కమ్యూనిటి హెల్త్ సెంటర్‌లో అందరు ప్రోగ్రాం ఆఫీసర్లతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో వైద్య సదుపాయాలు ఏమేమి ఉన్నాయి. ఎంతమంది సిబ్బంది ఉన్నారు, ఆయా ప్రోగ్రాం ఆఫీసర్లు సాధించిన లక్ష్యాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటి కాన్పు అయ్యే గర్భిణీలకు ఎక్కువగా సి సెక్షన్‌లు అవుతున్నట్లు గణాంకాలు చూపిస్తున్నాయని వాటికి గలకారణాలు,బాధ్యులను ఎందుకుగుర్తించడం లేదని ప్రశ్నించారు. మొదటి, రెండవ ఏఎన్‌సిలో రక్తహీనతను గుర్తించిన గర్భిణీలకు మొదటి నుంచే సరైన వైద్యం, పౌష్టికాహారం అందించినట్లయితే డెలివరీ సమయానికిరిస్క్ లేకుండా ఉంటుందన్నారు. ఇప్పటి నుండి రక్తహనతతో హై రిస్క్ అయిసి సెక్షన్‌కు వెళ్లే గర్భిణీల విషయంలో సంబంధిత పిహెచ్‌సి ఎఎన్ఎం, ఆశా వర్కర్‌ను బాధ్యులను చేయాలని ఆదేశించారు. హై రిస్క్ ఉన్న గర్భిణీల విషయంలో బర్త్‌ప్లాన్ పకడ్బందీగా ఉండాలని పేదవారు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి వేల రూపాయలు వెచ్చించకుండా చూడాలని సూచించారు.అల్ట్రాసౌండ్ స్కానింగ్ యంత్రాలుఎన్ని ఉన్నాయి, ఎన్ని పని చేస్తున్నాయి, ఎక్కడెక్కడ స్కానింగ్ అవుతున్నాయని ప్రశ్నించగా 4 అల్ట్రాసౌండ్ స్కానింగ్ యంత్రాలు ఉన్నాయని, నాగర్ కర్నూల్, కొల్లాపూర్‌లో మాత్రమే స్కానింగ్ అవుతున్నాయని, మిగిలిన ఒకచోట రిపేరులో ఉండగా మరోచోట రేడియాలజిస్ట్ లేకపోవడం వల్ల స్కానింగ్ జరగడం లేదని కమిషనర్ దృష్టికి తెచ్చారు. స్పందించిన కమిషనర్ వెంటనే రిపేరు చేయించాలని ప్రయివేట్ రేడియాలజిస్ట్ లేదా గైనకాలజిస్టు ఉంటే మాట్లాడి ప్రభుత్వ ఆసుపత్రిలో స్కానింగ్ చేసే విదంగా మాట్లాడి ప్రతిపాదనలు పంపించాలన్నారు. పల్లె దవాఖానాలపై సమీక్ష సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిర్మాణ దశలో ఉన్న 11 పల్లె దవాఖాన భవనాలను త్వరగా పూర్తి చేయించాలని మరో ఐదింటికి నిర్మాణ పనులు త్వరలో ప్రారంభించాలన్నారు. ఎన్‌సిడి ప్రోగ్రామ్ కింద రక్తపోటు, షుగర్‌తో బాధపడుతున్న పేదలందరికి ఉచిత మందులు అందించి వాటిని సరిగ్గా వాడే విధంగా ప్రణాళికలు చేయాలన్నారు. ఈ ఔషది, ఈ సంజీవిని, టెలిమెడిసిన్‌పై సమీక్షిస్తూ సబ్ సెంటర్ నుండి పిహెచ్‌సికి అక్కడి నుండి పిహెచ్‌సి డాక్టర్లకు లాగిన్ అయి ఉండాలని వచ్చే రోగులకు నిపుణులైన వైద్యులచే సలహాలు, సూచనలు తీసుకుని మెరుగైన వైద్యం అందించేందుకు టెలిమెడిసిన్ వ్యవస్థ ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. క్షయవ్యాధి నివారణపై సమీక్షిస్తూ రోగులకు పౌష్టికాహారాన్ని ఇచ్చే నెలకు రూ.500ల ఆర్థిక సహాయం డిబిటిలు ఎందుకు తక్కువ ఉన్నాయని ప్రశ్నించారు.సిబ్బంది నిర్లక్ష్యం వల్ల లబ్దిదారులు నష్టపోతారని ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య అధికారిని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశానికి ముందు ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కమిషనర్‌కు మొక్కను ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన అచ్చంపేట నియోజకవర్గంలో వైద్య పరంగా ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించేందుకు ఈరోజు ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. పిహెచ్‌సి నిర్మాణం పూర్తయినప్పటికి రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించుకోవాలని ఆలస్యం అయినట్లు తెలిపారు.అదుగు ఆలస్యంగా పడినా పకడ్బందీగా పడాలి అనే ఉద్దేశంతో, ఆసుపత్రిలో రోగులకు అవసరమైన సకల సౌకర్యాలు సమకూర్చుకోవాలనే సంకల్పంతో పని చేస్తున్నట్లు తెలిపారు. తన చిత్తశుద్ధిని ఎవరు శంకించాల్సిన అవసరం లేదని 25 పల్లె దవాఖానాలు మంజూరు చేయించుకోవడం,ఉప్పునుంతలలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణం, మాతా, శిశు సంరక్షణ కేంద్రం మంజూరు చేయించుకోవడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మనుచౌదరి, వైద్యారోగ్య శాఖ ప్రాంతీయ సంచాలకులు పద్మజా, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి సుధాకర్‌లాల్, ఆర్డీఓ పాండు నాయక్, డిప్యూటి వైద్యాధికారులు సురేష్‌బాబు, వెంకటదాస్, డా. రమేష్‌చంద్ర, ప్రోగ్రాం అధికారులు, సిబ్బంది, తహసిల్దార్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి పల్లెనిద్ర

● కస్తూర్బా విద్యాలయాల్లో డ్రైనేజీ సమస్యలు మెరుగుపరచాలి: వనపర్తి జిల్లా కలెక్టర్ షేక్‌యాస్మిన్‌భాష

మండల కేంద్రంలో పర్యటిస్తున్న కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష

ఖిల్లాఘనపురం,ఆగస్టు 25 ప్రభాతవార్త: మండల కేంద్రంలో వజ్ర సంకల్ప కనగామాల అభివృద్ధి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా పల్లె నిద్ర అనంతరం గురువారం ఉదయం గ్రామాలలోని కాలనీలలో పర్యటించి సమస్యలను గుర్తించినట్లు తెలిపారు. మండల కేంద్రంలోని ఎస్సీ, బీసీ కాలనీ బెస్త వీధి, ఘనపూర్ తాండాలలో పర్యటించి కాలనీ వాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలను ఇంగ్లీష్ మీడియం తెలుగు మీడియం పాఠశాలల్లో డ్రైనేజీ వ్యవస్థా స్థానికంగా తయారైందని అన్నారు. పాఠశాల ఆవరణలో మురికి నీరు చేరడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సెప్టిక్ ట్యాంక్ నిండిపోవడంతో కస్తూర్బా విద్యాలయంలో దుర్గంధం వెదజల్లుతుందని అన్నారు. విద్యార్థులు సీజనల్ వ్యాధులకు గురికాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. పరిశుభ్రతను పాటించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. పట్టణంలోని వివిధ కాలనీలలో రోడ్డు,మురుగు కాలువలనూమె పరిశీలించి, చెత్తా చెదారం లేకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలోని (14) గ్రామాల్లో,(9) వార్డులలో అధికారులు పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించి సమస్యలు తెలుసుకుంటున్నారని గుర్తు చేశారు. 24వ తేదీన నిర్వహించిన పల్లెనిద్ర కార్యక్రమంలో అధికారులు సాయంత్రం,ఉదయం ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో గ్రామంలో పర్యటించి ముఖ్యమైన సమస్యలను గుర్తించి సత్వరమే సమస్యల పరిష్కారానికి ప్రతి అధికారి ఒక ఫార్మాట్ ద్వారా వివరాలను నమోదు చేసి పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు.ప్రతి 20 రోజులకు ఒక సారి గ్రామాల్లో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించి సమస్యల పరిష్కారానికి ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. ఘనపూర్ తాండాలో బస్‌స్టాప్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. గ్రామంలో డబుల్‌బెడ్ రూం ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వ స్థలాలను సేకరిస్తామని తెలిపారు. గ్రామంలో పేదరికంతో ఉండి అర్హులైన వారికి డబుల్‌బెడ్ రూం ఇండ్ల నిర్మాణం చేపట్టడానికి ప్రభుత్వానికి నివేదికలు అందిస్తామని అన్నారు.

బీసీ ప్లాట్ల లబ్దిదారులకు క్రీడా మైదానానికి పోను మిగిలిన ప్రభుత్వ భూమిని కేటాయించి అర్హులైన వారికి 50 గజాల చొప్పున ప్లాట్లు ఇప్పించడానికి కృషి చేస్తామని అన్నారు. ఎలాంటి నష్టం జరగకుండా రైతుల ఆకాంక్షల మేరకు మాత్రమే రిజర్వాయర్ పనులు చేపడుతామని కమలుద్దీన్‌పూర్ గ్రామంలో లోకల్ బాడీ అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్ గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మొక్కలు నాటి నీరు పోశారు. డంపింగ్ యార్డు, వైకుంఠ దామాలను పరిశీలించారు. మామిడిమాడ గ్రామంలో రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి.వేణుగోపాల్ ప్రజా సమస్యల పరిష్కారినికి కృషి చేస్తామన్నారు. గ్రామస్తుల విజ్ఞప్తులను సంబందిత అధికారులకు తెలియజేస్తామని సత్వరమే పరిష్కరం చూపిస్తామని అన్నారు. అప్పారెడ్డిపల్లి గ్రామంలో డీఈఓ రవీందర్ ప్రజా సమస్యలను క్షుణ్ణంగా విని పరిష్కారం దిశగా వివిధ శాఖల అధికారులకు తెలియజేస్తామని అన్నారు. సోళీపూర్ గ్రామంలో ఎస్సీ వెనుకబడిన తరగతుల అధికారి నుషిత గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. వచ్చే నెల నుండి కొత్త పెన్షన్లు మంజూరు అవుతాయని ఆకాంక్షించారు.మనాజీపేట గ్రామంలో ఎలక్ట్రికల్ డీఈ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకొని సంబందిత అధికారులకు తెలియజేయడానికి పల్లెనిద్ర చేశామని అన్నారు. వజ్ర సంకల్పం కార్యక్రమం ద్వారా జిల్లా అధికారులు సమస్యలు తక్షణమే పరిష్కరించేందుకు చక్కటి వేధిక అవుతుందని, ప్రజా

మొక్కలు ఎండిపోకుండా నీరు పోయాలి

వైద్య పరీక్షలు చేయించుకుంటున్న అదనపు కలెక్టర్

ఖిల్లాఘనపురం,ఆగస్టు 25 ప్రభాతవార్త: మొక్కలు ఎండిపోకుండా ప్రతి రోజు నీరు పోయాలని నర్సరీలను కాపాడాలని వజ్ర సంకల్ప పల్లె నిద్రలో భాగంగా పాల్గొన్న కార్యక్రమాల్లో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఆశీశ్ సంగ్వాన్ ఆదేశించారు. కమలు ద్దీన్‌పూర్ గ్రామంలోని పల్లెప్రకృతి వనం తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి కేసీఆర్ కిట్ నిజిస్టర్ ను పరిశీలించారు. మార్నింగ్ వాక్‌లో భాగంగా ఎస్సీ కాలనీలో పర్యటించారు. గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉమాలక్ష్మారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ లక్ష్మారెడ్డి, ఎంపీటీసీ ఇందిరా ఏపీడి.కృష్ణయ్య, మిషన్ భగీరథ డిఇ, ప్రధానోపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు వార్డు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కీ॥శే॥కిష్టారెడ్డి వీరాభిమాని రామస్వామికి నివాళి

కల్వకుర్తి, ఆగస్టు 25, ప్రభాతవార్త: కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే కీ॥శే॥ ఎడ్మ కిష్టారెడ్డి వీరాభిమాని మున్ననూర్ గ్రామానికి చెందిన మంగళి రామస్వామి గురువారంతెల్లవారుజామున అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం గ్రామానికి చేరుకొని రామస్వామి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతుని కుటుంబానికి అండగా నిలుస్తామన్నారు.

అన్ని దానములోకెల్లా అన్నదానం గొప్పది

అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

కల్వకుర్తి, ఆగస్టు 25, ప్రభాతవార్త: అన్ని దానములోకెల్లా అన్నదానం గొప్పదని లయన్స్‌క్లబ్ అధ్యక్షులు భైరి కరుణాకర్‌రెడ్డి పేర్కొన్నారు. లయన్స్‌క్లబ్ మల్టిపుల్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఉచిత సంచార భోజన వసతి కార్యక్రమాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ జన్మదినం సందర్భంగా లయన్స్‌క్లబ్ సభ్యులు బావండ్ల మధు సమకూర్చిన ఉచిత భోజన వసతి కార్యక్రమాన్ని కల్వకుర్తి పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు భైరి కరుణాకర్‌రెడ్డి, సీఐ సైదులులు ప్రారంభించారు.300 మందికి భోజన వసతి కల్పించారని క్లబ్ పీఆర్ఓ పాషా తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి కుడుముల భాస్కర్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ సభ్యులు బావండ్ల మధు, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నూనె శ్రీను, క్లబ్ పీఆర్ఓ పాషా, లయన్స్‌క్లబ్ సభ్యులు తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే అబ్రహం హయాంలోనే అలంపూర్ అభివృద్ధి

-షర్మిల వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి: టిఆర్ఎస్ నేతలు

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టిఆర్ఎస్ నాయకులు

ఇటిక్యాల,ఆగస్టు 25 ప్రభాతవార్త: అలంపూర్ నియోజకవర్గం అభివృద్ధి స్థానిక ఎమ్మెల్యే డా.విఎం అబ్రహం హయాంలోనే జరిగిందని ఈ విషయంలో బహిరంగ సవాల్‌కు సిద్ధమేనని టిఆర్ఎస్ నాయకులు తెలిపారు. పాదయాత్రలో భాగంగా వైఎస్ షర్మిల ఎర్రవల్లి చౌరస్తా వద్ద బహిరంగ సభలో మాట్లాడుతూ ఎమ్మెల్యే అబ్రహంపై చేసిన ఆరోపణలను, వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. దళితబంధు పథకంలో ఎమ్మెల్యే కమిషన్లు తీసుకుంటున్నారని షర్మిల చేసిన వ్యాఖ్యల్లో నిజం లేదన్నారు. ఇక్కడ దళితబంధు పొందిన లబ్దిదారులతో కలిసి వారు మీడియాతో మాట్లాడారు. 2009లో ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి అబ్రహం నేటివరకు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నారని స్పష్టం చేశారు. విలేఖరుల సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు సీతారాంరెడ్డి, వెంకటేశ్వర్లు, రాజు, రాముడు, రమణ తదితరులు పాల్గొన్నారు.

ఉమామహేశ్వర దేవస్థానానికి విరాళం అందజేత

ఆలయానికి వెండి వస్తువులను అందజేస్తున్న దృశ్యం

అచ్చంపేట అర్బన్,ఆగస్టు 25 ప్రభాతవార్త: అచ్చంపేట మండలంలోని రంగాపురం గ్రామంలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ ఉమామహేశ్వర దేవస్థానాని ్న రంగారెడ్డి జిల్లా దుబ్బచర్ల గ్రామ వాస్తవ్యులు దడువై ఈశ్వరప్ప సుజ్ఞానమ్మ వారి కుమారుడు రమేష్‌కుమార్, జ్యోతిలు దర్శించుకున్నారు. దేవస్థానం గతంలో కంటే చాలా అభివృద్ధి చెందిందని భక్తులకు అన్ని వసతులు ఏర్పాటు చేశారని ఎలాంటి ఇబ్బందులు లేకుండా రూముల సౌకర్యం, పార్కింగ్, షెండ్, సిసి కెమెరాలు, ఆలయ ప్రాంగణం ఆహ్లాదకరంగా అభివృద్ధి చేశారని అన్నారు. మా వంతు సహాయం అంటూ ముందుకు వచ్చారు. వీరు గతంలో ఉమామహేశ్వర దేవస్థానాన్ని దర్శించుకుని స్వామివారికి తమ కోరికలు నెరవేరాలని మొక్కుకున్నారు. తమ కోరికలు నెరవేరినందుకు 6 కేజీల వెండిని మహిషాసుర మర్ధినికి వెండి తొడుగు, తాంబాలం, వెండి6 కేజీల పైన విలువ గల4,40,000 వెండిని ఉమామహేశ్వర దేవస్థాన పాలక మండలి ఛైర్మన్ కందూరి సుధాకర్, ఈఓ శ్రీనివాసులుకు అందజేశారు. దేవస్థానంలో నిత్యాన్నదానం ద్వారా వివిధ ప్రాంతాల నుండివచ్చే భక్తులకు ఒకపూటభోజనం (నిత్యాన్నదానం) ఏర్పాటు చేసినందుకుప్రత్యేకధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలోఅర్చకులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

నడిగడ్డ యువత ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారం

ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్న దృశ్యం

ఇటిక్యాల,ఆగస్టు 25 ప్రభాతవార్త: నడిగడ్డ యువత ఆధ్వర్యంలో ఇటిక్యాల మండలం విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ మాజీ సభ్యులు డా. ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా సమన్వయకర్త, మండల ఇంఛార్జి రామాంజనేయులు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని ప్రతి ఉన్నతపాఠశాలలో మొదటి రెండు ర్యాంకులతో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారం, సన్మానం చేయడం జరిగిందన్నారు. జైనడిగడ్డ యువత ఆధ్వర్యంలో అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో డా. ప్రేమ్‌కుమార్, శ్రీనివాస్, వీరేష్, బోయసత్యం, నరేష్ నాయుడు, కట్టన్న,నరేష్‌గౌడ్, రాకేష్,అంజి,రాఘవేందర్‌గౌడ్, సురెందర్,మన్యంకొండగట్టన్న, అంజి పాల్గొన్నారు.

శాఖాపూర్‌లో టీబీ నిర్ధారణ క్యాంపు

పాన్‌గల్,ఆగస్టు 25 ప్రభాతవార్త: మండల పరిధిలోని శాఖాపూర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం టీబీ నిర్ధారణ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది గ్రామానికి చెందిన పలువురు అనుమానితులకు టీబీ పరీక్షలు నిర్వహించేందుకు నమూనాలు సేకరించారు, అనంతరం గ్రామస్తులకు టీబీ వ్యాధిపై అవగాహన కల్పించారు. రెండు వారాలకు పైగా దగ్గు, జ్వరం తెమడలో రక్తం పడడం లాంటివి జరిగితే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేయించుకోవాలని అవగాహన కల్పించారు. టీబీ వ్యాధి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఊపిరితిత్తులు, ఎముకలు, పేగులు, మూత్రపిండాలు, మెదడు, వెన్నముక, శోషరసగ్రథులకు వ్యాధి సోకి ప్రాణాలకు ముప్పు ఉంటుంది అందుకోసం ముందస్తుగా పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు మెరుగైన సేవలందించాలి

-రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ సంచాలకులు శ్వేతా మహంతి

ఆసుపత్రిలో రికార్డులను పరిశీలిస్తున్న రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ సంచాలకులు శ్వేతా మహంతి

నాగర్‌కర్నూల్,ఆగస్టు 25 ప్రభాతవార్త: దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతూ, జీవన చరమాంకంలో ఉండి అయినవారి నిరాదరణకు గురైన వారికి పాలియేటివ్ కేర్ కేంద్రం ద్వారా మెరుగైన సేవలందించాలని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేతా మహంతి వైద్యులను ఆదేశించారు. గురువారం సాయంత్రం ఆమె జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్, అదనపు కలెక్టర్ మనుచౌదరిలతో కలిసి నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించారు. ఈసందర్భంగా ముందుగా ఎన్‌సిడి సెంటర్‌లో రిజిస్టర్‌ను పరిశీలించారు. ఎన్‌సిడి సెంటర్ ద్వారా ఎంత మందికి వైద్య సేవలు, ఉచితంగామందులు అందిస్తున్నారో వైద్యులను అడిగి తెలుసుకున్నారు. పాలియేటివ్ కేర్ బృందాన్ని సందర్శించి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాలియేటివ్ కేర్ కేంద్రం వైద్యాధికారి డా. శ్రీవాణి కమిషనర్‌కు వివరిస్తూ గత ఆరు మాసాల నుండి పాలియేటివ్ కేర్ ద్వారా 211 మంది ఔట్ పేషంట్లు నమోదు కాగా 61 మంది ఇన్ పేషెంట్లుగా వైద్యం తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 9 మంది దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ సేవలు పొందుతూ తుదిశ్వాస విడిచారని కమిషనర్‌కు వివరించారు. పాలియేటివ్ కేర్ కేంద్రానికి ఫిజియోథెరపిస్ట్‌ను వెంటనే నియమించాలని డిఎంహెచ్ఓను ఆదేశించారు. క్యాజువాలిటీలో ఈజిసియంత్రాన్ని పరిశీలించారు. ప్రతిరోజు ఎంత మందికి ఈసిజి తీస్తున్నారని అడిగారు. ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న రోగుల నిష్పత్తికి ఈసిజి తీసిన నిష్పత్తికి పొంతన లేదని చాలా తక్కువ మందికి ఈ సదుపాయం కల్పిస్తున్నారని ప్రశ్నించారు. హృద్రోగ సంబంధిత వ్యాధిగ్రస్తులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 60-70 వేల విలువైన మందులను ఉచితంగా అందజేయడం జరుగుతుందని, ఆసుపత్రిలో ఇప్పటివరకు ఎంత మందికి అందజేశారని అడిగి తెలుసుకున్నారు. విలువైన మందులను రోగులకు అందించకపోవడంపై అసంతృప్తిని వ్యక్తపరిచారు. ఐసియు కేంద్రాన్ని పరిశీలించి వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆమె ఆదేశించారు. ఆసుపత్రిలో కావలసిన వసతులను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ తెలంగాణ దయాగ్నోస్టిక్ టీ హబ్ కేంద్రాన్ని తాత్కాలికంగా ఏర్పాటు చేసేందుకు అవసరమైన స్థలాన్ని ఆసుపత్రిలో పరిశీలించారు. డిఎంహెచ్ఓ సుధాకర్‌లాల్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రఘు, ఆసుపత్రి వైద్యులు డా. రమేష్ చంద్ర, డా. రోహిత్, ఆసుపత్రి సిబ్బంది ఆమె వెంట ఉన్నారు.

త్వరలో మన ఊరు మన బడి కింద ఎంపికైన పాఠశాలలకు నిధులు మంజూరు

●గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

నడిగడ్డ,ఆగస్టు 25 ప్రభాతవార్త: జిల్లాలో మన ఊరు మనబడి కార్యక్రమం కింద ఎంపికైన పాఠశాలలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని ఎంపికైన 161 పాఠశాలల్లో పనులు ప్రణాళిక ప్రకారం పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటి సభ్యులందరు సమన్వయంతో పనులు పూర్తి చేయించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశం హాలులో ఎంఈఓలు, పాఠశాల యాజమాన్య కమిటీలు, ఏఈలు, డిఇలతో ఏర్పాటు చేసిన మన బడి మన ఊరు, మనబస్తీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలో మన బడి, మన ఊరు కార్యక్రమం ఎంపికైన 161 పాఠశాలలకుగాను ఇప్పటి వరకు 92 పాఠశాలల్లో మొదలుపెట్టిన పనులు పూర్తి చేయాలని తెలిపారు. కమిటి ఛైర్మన్‌లు బాధ్యత తీసుకుని పెండింగ్‌లో ఉన్న పనులన్నింటిని పూర్తి చేయించాలన్నారు. ఏఏ పాఠశాలలో ఏఏ పనులు జరుగుతున్నాయో తెలియాలంటే వర్క్ ప్రోగ్రెస్ ఫొటో తప్పనిసరిగా తీసి అప్‌లోడ్ చేయాలన్నారు. పాఠశాలల మేనేజ్‌మెంట్ కమిటిమండలాలలో సమావేశాలు ఏర్పాటు చేసిపనులు ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లాలని అన్నారు. మన ఊరు, మనబడి కార్యక్రమం కింద పాఠశాలలో ఏమేమి పనులు చేస్తున్నామనే సమాచారం పాఠశాలల మేనేజ్‌మెంట్ కమిటికి తెలిసి ఉండాలన్నారు.30 లక్షల కన్నా తక్కువ ఉన్న పనులను వెంటనే మొదలు పెట్టి పూర్తయ్యేలా చూడాలని అన్నారు. ఎంపికైన పాఠశాలల్లో కంపౌండ్ వాల్, కిచెన్ షెడ్, త్రాగు నీరు, ఎలక్ట్రిసిటి మొదలైనవన్ని సౌకర్యాలు కల్పిస్తూ పనులుత్వరగా పూర్తయ్యేలాచూడాలని, పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామ సర్పంచ్‌లు సమన్వయంతో పని చేస్తేనే పాఠశాల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఏఈలు చేసే పనులు రికార్డు చేసి ఆన్‌లైన్ చేయాలన్నారు. ప్రతి పనినిఫొటో తీసిఅప్‌లోడ్ చేయాలన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలు ఫీల్డ్‌లో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి పాఠశాలలను బ్రహ్మాండంగా తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో మన ఊరు మనబడి-మనబస్తీ కార్యక్రమం కింద మీ పరిధిలో ఎంపికైన ప్రభుత్వ పాఠశాలల్లో జరిగే పనుల పురోగతిని ఏఇల లాగిన్‌నుండి పంపిస్తేఅడ్మిన్ సాంక్షన్‌తీసుకోవచ్చన్నారు. సమావేశంలో పంచాయతీ రాజ్ ఇఇ సమత,ఇడబ్ల్యు ఐడిసి రామచంద్ర, డీఈఓ సిరాజుద్దిన్,ఎంఈఓలు, ఎఈలు, డిఇలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మండల స్థాయి రైతు ఉత్పత్తితారుల సంఘం ఏర్పాటు

సమావేశంలో పాల్గొన్న రైతులు ప్రజా ప్రతినిధులు, జేఆర్ ఫార్మర్ అధికారులు

శ్రీరంగాపురం,ఆగస్టు25 ప్రభాతవార్త: మండల కేంద్రంలో గురువారం రైతు వేదిక దగ్గర మండల స్థాయి రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జేఆర్ ఫార్మర్ ప్రొడ్యూసర్ మేనేజర్ చరణ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి రైతులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని, ఇందులో రైతులకు కావలసిన విత్తనాలు, ఎరువులు అలాగే బుడ్డలు వేసే రైతులు విత్తనాలు జేఆర్ ఫార్మర్స్ అండ్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ సంస్థ ద్వారా 40% రైతులకు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని అలాగే మినుములు వేసే రైతులకు కావలసిన విత్తనాలు కానీ ఎరువులు కానీ అందజేయడం జరుగుతుందని ఇందులో మాడితోటలు ఉన్న రైతులకు కాయలకు కావాల్సిన బ్యాగులను ఉచితంగా అందరికి సరిపడా సరఫరా చేస్తుందన్నారు. కావున రైతులు తమకు మా సంస్థలో సభ్యత్వం షేర్లు తీసుకోగలరని, తీసుకున్న తర్వాత వాళ్లకు కొంత సమయంలో విత్తనాలు అందజేయడం జరుగుతుందని, ఇందులో ఇక కొనవచ్చు. గురువారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ గాయిత్రి పృధ్వీరాజ్, పెబ్బేర్ సింగిల్‌విండో చైర్మెన్ కోదండరామిరెడ్డి, జేఆర్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ జగన్‌రెడ్డి, వనపర్తి జేఎల్ఎఫ్ ఫార్మల్ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, పెబ్బేరు మండల ఏఓ చంద్రమౌళి, అలాగే శ్రీరంగాపూర్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడుగౌడ్ నాయక్,తెరాస నాయకులు ఎద్దుల రాజవర్ధన్ రెడ్డి, ఎస్.బక్కయ్య, గ్రామకో ఆర్డినేటర్‌లు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించేందుకు పల్లెనిద్ర

●అదనపు ఎస్పీ షాకీర్ హుస్సేన్

సమస్యలను తెలుసుకుంటున్న అదనపు ఎస్పీ షాకీర్ హుస్సేన్

గోపాల్‌పేట,ఆగస్టు25 ప్రభాతవార్త: గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టినట్లు అదనపు ఎస్పీ షాకీర్ హుస్సేన్ అన్నారు. గురువారం గోపాల్‌పేట మండల కేంద్రంలో ఉదయం నుంచి గ్రామాంలోని వీధి వీధి ని పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హరిజన్‌వాడ, బస్టాండ్, అయోధ్యనగర్, వడ్డెగేరి, బసవన్న గుడి వీధి తిరిగి తదితర ప్రాంతాలను పర్యటించి మీ కాలనీలలో ఏవైనా సమస్యలు ఉన్నాయని క్షుప్తంగా అడిగి తెలుసుకున్నారు. మీ ఇంటికి మంచి నీటి సౌకర్యం చెత్తను తొలగించడం తదితర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అయోధ్యనగర్ కాలనీలో సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరారు. బస్టాండ్ దగ్గర కొత్తగా నిర్మిస్తున్న మరుగుదొడ్లను త్వరగా పూర్తి చేయాలని అదనపు ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. కాలనీలో విద్యుత్ వైర్లు క్రిందికి వేలాడుతున్నాయని సరి చేయాలని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అదే విధంగా పొల్కెపాడు బుద్దారం, తాడిపర్తి, ఏదుల, ఏదుట్ల గ్రామాలలో అధికారులు పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారు. ఆయా గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కలెక్టర్‌కు నివేదిక అందిస్తామని వివరించారు. అదనపు ఎస్పీ వెంబడి సర్పంచ్ శ్రీనివాసులు, కోఆప్షన్ సభ్యుడు మతిన్, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోదండం, నాయకులు కాశీనాథ్, మహేష్, శేఖర్ ఉన్నారు.

గ్రామ స్థాయి నుంచే టీఆర్ఎస్ పార్టీకి పునాదులు

టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సింగం విజయ్‌గౌడ్, వైస్ ఎంపీపీ కొండూర్ గోవర్ధన్

పార్టీలో చేరుతున్న వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానిస్తున్న టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వైస్ ఎంపీపీ, మార్వాల గ్రామ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు

కల్వకుర్తి, ఆగస్టు 25,ప్రభాతవార్త: గ్రామ స్థాయి నుంచే టీఆర్ఎస్ పార్టీకి పునాదులు బలపడుతున్నాయని టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సింగం విజయ్‌గౌడ్, వైస్ ఎంపీపీ కొండూర్ గోవర్ధన్‌లు పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచే టీఆర్ఎస్ పార్టీ పటిష్ట పర్చడానికి ప్రతి కార్యకర్త సంసిద్ధులుగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. గురువారం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మార్వాల గ్రామ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేశం పుల్లారెడ్డి సమక్షంలో మార్వాల గ్రామానికి చెందిన పలు పార్టీల నాయకులు టీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. టీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సింగం విజయ్‌గౌడ్, వైస్ ఎంపీపీ కొండూర్ గోవర్ధన్, గ్రామ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేశం పుల్లారెడ్డి, గ్రామ సర్పంచ్ సునిత వెంకట్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మదన్‌మోహన్‌రావులు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ అహర్నిశలు పాటుపడుతున్నారన్నారు. సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజల అభ్యున్నతికి ఎంతగానో దోహద పడుతున్నాయని వారు తెలిపారు. రైతును రాజు చేయడమే ఏకైక లక్ష్యంగా పెట్టుకొని సీఎం కేసీఆర్ రైతుల అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. రైతులకు రైతు బంధు పథకంతో ఎకరాకు రూ.5వేలు అందించి రైతులకు భరోసాగా నిలిచారని, పంటలకు పెట్టుబడి సహాయం అందించి వారి బాధలను పంచుకుంటున్న ఏకైక సీఎం కేసీఆర్ అని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించుకుంటున్న దృశ్యం

కల్వకుర్తి, ఆగస్టు 25,ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ జన్మదిన వేడుకలను టీఆర్ఎస్ పార్టీ నాయకులు బృంగి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేరిట తెచ్చిన కేక్‌ను టీఆర్ఎస్ నాయకులు కట్ చేసి సంబురాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా బృంగి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఎనలేని కృషి చేశారన్నారు. పదవుల కోసం కాకుండా ప్రజల సంక్షేమం కోసం పనిచేసే మహనీయుడు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అని కొనియాడారు. భవిష్యత్తులో మరెన్నో పదవులు అధిరోహించి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో మరిన్ని జన్మదిన వేడుకలను నిర్వహించుకోవాలని వారు కోరారు. కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, వైస్ చైర్మన్ షాహేద్‌లు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సింగం విజయ్‌గౌడ్, వైస్ ఎంపీపీ కొండూర్ గోవర్ధన్, పీఎసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య, మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, కౌన్సిలర్‌సూర్యప్రకాష్‌రావు,నాయకులు కుడుముల మనోహర్‌రెడ్డి, పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

1538 ఆసరా పెన్షన్ల మంజూరు

పాన్‌గల్,ఆగస్టు 25 ప్రభాతవార్త: మండలంలోని గ్రామాలకు 1538 ఆసరా సెన్షన్లు మంజూరైనట్లు ఎంపీడీఓ నాగేశ్వర్ రెడ్డి తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారం 43, అన్నారం తాండా 8, బహదూర్ గూడెం7, బండపల్లి 41, బసిరెడ్డిపల్లి 65, చిక్కెపల్లి 41, చింతకుంట 54, దావాజిపల్లి 41, దొండాయిపల్లి 31, గోప్లాపూర్ 89, జమ్మాపూర్ 48, కదిరెపాడు 45, కేతెపల్లి 142, కిష్టాపూర్ తాండా 15, కొత్తపేట 18, మాధవరావుపల్లి 31,మహ్మదాపూర్ 127,తెళ్లరాళ్లపల్లి 79, వెంగళాయిపల్లి 42 ఆసరా పెన్షన్లు మంజూరైనట్లు ఆయన తెలిపారు. కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి చేతుల మీదుగా లబ్దిదారులకు పెన్షన్ కార్డులు అందుతాయని తెలిపారు

ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

గట్టు,ఆగస్టు 25 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో ఈ విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు మాధ్యమంలో ప్రవేశాలకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఎస్సెగుంటి గోపిలత తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈనెల 31వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలని ఆమె కోరారు.

వాసవి స్టార్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

మక్తల్,ఆగస్టు 25 ప్రభాతవార్త: వాసవి స్టార్ క్లబ్, వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో వట్టం రతన్‌కుమార్ గుప్త కుమారుడు వట్టం సత్యరవి పుట్టిన రోజు సందర్భంగా షిర

సంక్షేమ హాస్టల్‌లో సమస్యలను వెంటనే పరిష్కరించాలి

◆ నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా ఉద్యమం

◆ సమరభేరి సైకిల్ యాత్రలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారాసింగ్

లింగాల,ఆగస్టు 25 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ వసతి గృహాలలో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరిస్తూ పెరుగుతున్న ధరలకనుగుణంగా మెస్, కాస్మొటిక్ ఛార్జీలను పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారాసింగ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులు చేపట్టిన సంక్షేమ హాస్టళ్ల సమస్యలపై - విద్యారంగ పరిరక్షణకై సమంభేరి సైకిల్ యాత్రకు గురువారం లింగాలలో హైస్కూల్ విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హాస్టల్లో నెలకొన్న సమస్యలతో విద్యార్థులు అవస్థలు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. అద్దె భవనాలలో కొనసాగుతున్న హాస్టల్లో ఇరుకైన గదులలో విద్యార్థులు ఉండలేక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. గురుకుల, సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలను ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. విద్యార్థులకు ఇస్తున్న మెస్ ఛార్జీలు ఏ మాత్రం సరిపోవడం లేదని పౌష్టికాహారం సరిగా అందక అనారోగ్య సమస్యలతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఖాళీగా ఉన్న వార్డెన్, వర్కర్ పోస్టులను భర్తీ చేయాలని, ప్రతి హాస్టల్‌కు ఒక ఎఎన్ఎంను నియమించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో విద్యా వ్యవస్థను అభివృద్ధి పరుచుతూ కెజి టు పిజి ఉచిత విద్యను అమలు చేస్తామన్న ముఖ్యమంత్రి కెసిఆర్ హామీ మాటలకే పరిమితమైందని విమర్శించారు. నూతన విద్యా విధానంతో పేద, మధ్య తరగతి విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఎస్ఎఫ్ఐ విద్యార్థులకు అండగా నిలుస్తూ నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తుందని హెచ్చరించారు. మన ఊరు మనబడి ప్రణాళికలో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరచాలన్నారు. విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి ఫీజుల నియంత్రణ చట్టం తేవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రియాంబర్స్‌మెంట్ విడుదల చేయాలని, ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభించాలన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, మండల విద్యాశాఖ అధికారి పోస్టులను భర్తీ చేయాలన్నారు. ప్రతి మండల కేంద్రంలో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కేంద్రంలో ఉన్న జూనియర్ కళాశాలకు సొంత భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. హాస్టల్లో, విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఈనెల 24న కొల్లాపూర్‌లో ఎస్ఎఫ్ఐ చేపట్టిన సమరభేరి సైకిల్ యాత్ర బల్మూర్,అచ్చంపేట,తెల్కపల్లి మీదుగా ఈనెల 29న జిల్లా కేంద్రానికి చేరుకుంటుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు అరవింద్, వంశి, కార్తీక్, రామకృష్ణ, గణేష్, రవి, రమేష్, రాఘవేంద్ర, అభిలాష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారాసింగ్

మండల సర్వసభ్య సమావేశంలో రసాభాస

◆కార్పొరేషన్ ఋణాలల్లో అవకతవకలపై ఎంపిఓను నిలదీసిన ఎంపిటిసి

◆గైరాజరైన అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు

◆బిజినేపల్లి సర్పంచ్ వర్సెస్ అధికారులు

బిజినేపల్లి,ఆగస్టు25 ప్రభాతవార్త: గత మూడు నెలలకు ఒక్కసారి మండలంలోని అన్ని శాఖల అధికారులను సమావేశపర్చి మండలంలోని అన్ని శాఖల అధికారులను సమావేశపర్చి సమస్యలపై చర్చ జరిపి శాశ్వత పరిష్కారాలు చూపాల్సిన మండల సర్వసభ్య సమావేశం గురువారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ సమావేశమందిరంలో నామమాత్రము అధికారులు,ప్రజాప్రతినిధులతో సమయం11.15నిమిషాలకు ప్రారంబించారు. సమావవేశం మొదలు కాగానే పోరం లేదంటూ ప్రజాప్రతినిధులు అధికారులను నిలదీశారు. దీంతో కల్పించుకున్న ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్ సర్దిచెప్పడంతో సభను ప్రారంబించారు. మొదటగా విధ్యా శాఖపై జరిగిన సమీక్షలో యంఈఓ భాస్కర్‌రెడ్డి తమ నివేదికను చదివి వినిపిస్తుండగా కల్పించుకున్న బిజినేపల్లి సర్పంచ్ బాలీశ్వర్ పాఠశాలల తీరు అధ్వనంగా ఉందని విధ్యార్థులకు నీల చారు ఉడకని అన్నంపెట్టి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయులు సమయపాలన పట్టించడం లేదని అట్టి వారిపై దృష్టిపెట్టాలని అన్నారు. వచ్చేనెల నుండి బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెడుతున్నామని యంఈఓ భాస్కర్‌రెడ్డి సభకు హామి ఇచ్చారు. అనంతరం వైద్యశాఖపై సమీక్ష జరుపాలని కొరగా మండల స్థాయి మేడికల్ అధికారి సభకు హాజరుకాకపోవడంతో కింది స్థాయి మేడికల్ అధికారి నివేధికలను చదువుతుండగా సర్పంచ్ బాలీశ్వర్ కల్పించుకొని మండల స్థాయి అధికారి సభకు రాకకుండా కింది స్థాయి అధికారులతో సమస్యలు ఏలా పరిష్కారం అవుతాయని ప్రశ్నించడంతో స్పందించిన ఎంపిపి శ్రీనివాస గౌడ్ మండల స్థాయి అధికారులు ఉంటేనే ప్రగతి నివేధికను వినిపించాలని సభకు గైరహాజరైన అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఆ తర్వాత జరిగిన వివిధ శాఖల ప్రగతినివేదికలు చదువుతుండగా ఓ వైపు టీఆర్ఎస్ ఎంపిపిటీసి చీర్లం బాలస్వామి మరోవైపు బాలీశ్వర్ తమ వాదనలతో అధికారులను నిలదీశారు. అంతలో కలుగజేసుకున్న ఎంపిటీసి తిరుపతిరెడ్డి అధికారులు చెప్పవల్సిన సమాదానం ఎంపిటీసి తిరుపతిరెడ్డి చెప్పడంతో ఆగ్రహించిన బిజినేపల్లి సర్పంచ్ బాలీశ్వర్ అధికారులు చెప్పల్సిన సమాదానం మీరు ఎలా చెప్పుతారని నిలదీయడంతో కొంత సేపు గందరగొలపరిస్థితి ఏర్పడి సభ రసబసగా మారింది. దీంతో కలగజేసుకున్న మార్కెట్‌యార్డుకమిటి చైర్మన్ కిరన్ ప్రజాప్రతినిధులకు సర్థిచెప్పడంతో సమస్య సద్దుమనిగింది. అంతకుముందు గ్రామీణాఅభివృద్ధిశాఖ అధికారి తమ నివేదికను చదువుతుండగా కలుగజేసుకున్న లట్టుపల్లి ఎంపిటీసి సభ్యుడు శ్రీశైలం మాట్లాడుతూ 62యూనిట్ల ఎసి కార్పొరేషన్ ఋణాలకు దాదాపు రెండు వేల మంది దరఖాస్తు చేసుకుంటే ఎంపిఓ దరఖస్తు చేసుకుంటే రాములు నాయక్ డబ్బులు ఇచ్చిన వారికే లబ్ధి దారులుగా ఎంపిక చేసి నిజమైన అర్హుల నోట్లో మట్టికొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపికైన వారికి ఉన్న అర్హత ఎమిటో కానివారికి లేనివేమిటో చెప్పాలని నిలదీశారు. అంతేకాకుండా దీనిపై సమగ్ర విచారాణ జరిపించి అవినీతికి పాల్పడిన ఎంపిఓను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.గ్రామాలల్లో నిర్మించిన రైతు వేదికల వద్ద నీటివసతి లేక మహిళా ఏఈఓలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎటీనీతి సభకు విజ్ఞాప్తి చేశారు. సర్పంచులు దృష్టి సారించి రైతువేదికల వద్ద నీటి వసతి కల్పించాలని కోరారు. పాలెం శివారులో విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఎంపిక చేసిన స్థలం నీటిలో మునిగిపోతుండడంతో మరో కొత్త చూసి వెంటనే నిర్మాణపనులు చేపట్టి గుడ్లనర్వ,పాలెం, లింగసానిపల్లి, కూరుకోండ గ్రామాలను విద్యుత్ సమస్య నుండి గట్టుఎక్కించాలని గుడ్లనర్వ సర్పంచ్ మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ కిరణ్, తహసిల్దార్ అంజిరెడ్డి, ఎంపిడిఓ కృష్ణయ్య, సర్పంచుల సంఘం మండలాధ్యక్షులు శేఖర్‌రెడ్డి, యంఈఓ భాస్కర్‌రెడ్డి, పిఆర్ఎఈ బస్వలింగం ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపిటీసిలు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సభలో సమస్యలపై నిలదీస్తున్న సర్పంచ్ బాలీశ్వర్, లట్టుపల్లి ఎంపిటీసి శ్రీశైలం

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్

కార్యాలయానికి స్థలం కేటాయించండి

-ఎమ్మెల్యేకు సీనియర్ సిటిజన్ ఫోరం వినతి

ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

జడ్చర్ల, ఆగస్టు 25 ప్రభాతవార్త: సీనియర్ సిటిజన్ ఫోరం కార్యాలయం ఏర్పాటు కోసం స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి స్థానిక సీనియర్ సిటిజన్ ఫోరం నాయకులు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే డా. చర్లకోళ్ల లక్ష్మారెడ్డి సానుకూలంగా స్పందించడంతో హర్షం వ్యక్తం చేస్తూ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ కోడుగల్ యాదయ్య, డీసిఎంఎస్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, కౌన్సిలర్ సారిక, సింగిల్ విండో ఛైర్మన్ సుదర్శన్‌గౌడ్, నాయకులు బాద్మి శివకుమార్, ఫోరమ్ అధ్యక్షులు నయూముద్దిన్, సెక్రెటరీ శ్యాంసుందర్, ఆర్థిక కార్యదర్శి చిరంజీవి, సభ్యులు శంకర్‌బాబు, జమీలీబేగం, ఇమాముద్దిన్ పాల్గొన్నారు.

ఉత్తమ గ్రామ సర్పంచులకు ఘన సన్మానం

సర్పంచులకు సన్మానం చేస్తున్న ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్

బిజినేపల్లి,ఆగస్టు25 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ఎంపిడిఓ సమావేశ మందిరంలో గురువారం మండలంలోని ఉత్తమ గ్రామపంచాయితీ సర్పంచులకు ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. 176వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా గ్రామాలల్లో ఉత్తమ ప్రతిభా కనబర్చిన సర్పంచులకు కలెక్టర్ చేతులమీదుగా అవార్డులుఅందజేశారు.గురువారం మండలంలోని పాలెం సర్పంచ్ గోవిందు లావణ్యనాగరాజు,మంగనూర్ గ్రామసర్పంచ్ కొత్తకోట రంగమ్మ,గౌరారం సర్పంచ్ తయాబ్‌లను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ కిరన్, సర్పంచుల సంఘం మండలాధ్యాక్షుడు శేఖర్‌రెడ్డి, ఎంపిడిఓ కృష్ణయ్య,తదితరులు ఉన్నారు.

వీపనగండ్ల మండలానికి 899 పెన్షన్లు..

వీపనగండ్ల,ఆగస్టు 25 ప్రభాతవార్త: మండలంలోని 14 గ్రామ పంచాయితీలకు వివిధ రకాల పించన్లు 56 సంవత్సరాలు పైబడిన వారికి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ సందర్భంగా విడుదల చేసినట్లు వీపనగండ్ల ఎంపీడీఓ కతలప్ప తెలిపారు. ఇవి వృద్ధాప్య, వితంతువు, వికలాంగులు, ఒంటరి మహిళలకు ఈ పంచన్లు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. వీటిలో మండలానికి మొత్తం 899 మంజూరు కాగా గ్రామాల వారీగా చూస్తే వీపనగండ్ల 138, బొల్లారం, తూముకుంట16, గోవర్ధనగిరి 58, నాగర్లబండ తాండా 2, కొర్లకుంట 8, పులిగర్జల్ల 69, రంగవరము 12, సంపత్‌రావుపల్లి 29, సంగినేనిపల్లి 93, వల్లాభాపూరం తాండా 4 మంజూరైనట్లు ఆయన తెలిపారు. వీటిని ఎమ్మెల్యే సమక్షంలో పంపిణీ చేయడం జరుగుతుందని పించన్లు మంజూరైనట్లువంటి వారికి ఐడెంటి కార్డు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

అడ్డాకుల. ఆగస్టు 25. ప్రభాతవార్త: రాష్ట్రంలో ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు కరుణాకర్‌గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం సంఘం సభ్యత్వ నమోదులో బాగంగా మండలంలోని వివిద గ్రామాలలోని పాఠశాలలలోని ఉపాధ్యాయులచే సభ్యత్వ నమోదు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఉపాధ్యాయ బదిలీలు జరుగలేదని, 317 జివోలోని ఆపిల్స్‌నువెంటనే పరిస్కరించాలని, ప్రతి పాఠశాలకు స్కావెంజర్‌లను నియమించాలని, పండిత్, పిఈటి పదోన్నతుల జివోను అమలు పరచాలని, కెజిపివి మోడల్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిస్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రమేష్‌గౌడ్, నాయకులు జనార్ధన్, రాము, పద్మనాభుడు, శ్రీనివాస్, అరవింద్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

-జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి. రాజేష్‌బాబు

నాగర్‌కర్నూల్ రూరల్,ఆగస్టు25 ప్రభాతవార్త: విద్యార్థులు పట్టుదలతో చదివి చదువుల్లో రాణించాలని నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన ప్రిన్సిపల్ న్యాయమూర్తి డి. రాజేష్‌బాబు పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని గీతాంజలి జూనియర్ కళాశాలలో రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు మండల లీగల్ సెల్ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ప్రాథమిక చట్టాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రిన్సిపల్ ప్రధాన న్యాయమూర్తి డి. రాజేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అధ్యాపకులు విద్యా బోధనతో పాటు విద్యార్థులకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ప్రాథమిక హక్కులు, బాధ్యతలను తెలియజే యాలన్నారు. రాజ్యాంగం పరిధిలోనే పౌరులు జీవన కార్యకలాపాలను నిర్వహించుకోవాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు ఎవరు పాల్పడినా రాజ్యాంగం మేరకు శిక్షించబడతారన్నారు. ప్రతి విద్యార్థి చట్టాల పట్ల పూర్తి అవగాహనతో ఉండాలన్నారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులు అధైర్య పడకుండా ఇష్టమైన రంగాల్లో రాణించాలన్నారు. ఉత్తమ ప్రతిభ ఉన్న విద్యార్థులు ఓవర్ కాన్ఫిడెన్స్‌తో కాకుండా లక్ష్యాలను అధిగమించేలా కృషి చేయాలన్నారు.మాజీ భారత రాష్ట్రపతి డా. ఎపిజె అబ్దుల్ కలాం ఆశయాలకనుగుణంగా ఉత్తమ పౌరులుగా రాణించాలన్నారు. అంతకు ముందు జడ్జిలు, న్యాయవాదులు విద్యార్థులకు, వినియోగదారుల ఫోక్, బాల కార్మిక, బాలల అక్రమ రవాణా, తదితర చట్టంపై అవగాహన కల్పించారు. న్యాయ విజ్ఞాన సదస్సులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె.స్వరూప, జూనియర్ జడ్జి కీర్తిసింహ, జిల్లా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సివిల్ జడ్జి శ్రీనివాస్‌గుప్త, అడిషనల్ గవర్నమెంట్ పిపి శ్యాంప్రసాద్, అదనపు పిపి తిరుపతయ్య, న్యాయవాదులు రామచంద్రయ్య, శంకర్, రాంబాబు, ప్రిన్సిపల్ శరత్‌బాబు, అధ్యాపకులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి. రాజేష్‌బాబు

పేద విద్యార్థుల చదువుకు క్లాస్మెట్ క్లబ్ చేయూత

కొల్లాపూర్,ఆగస్టు 25 ప్రభాతవార్త: కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో గల ప్రైమరీ స్కూల్‌లో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు బోధించేందుకు గాను వేణుగోపాల్ ఎలిశెట్టి యూఎస్ఎ విద్యా వాలంటీర్లను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో రూ. 5 వేల గౌరవ వేతనం విద్యా వాలంటీర్‌కి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ క్లాస్మెట్ క్లబ్ రెవెన్యూ డివిజన్ అధ్యక్షుడు పతంజలి శంకర్‌గౌడ్, హైదరాబాద్ డివిజన్ అధ్యక్షులు పెండ్యాల విజయ్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పోల శ్రీనివాసులు, రాష్ట్ర ప్రతినిధి యుగందర్‌రెడ్డి, కొల్లాపూర్ డివిజన్ కార్యదర్శి కాశిపురం మహేష్, ఉపాధ్యక్షులు,అక్షయ రెస్టారెంట్ సతీష్, మొబైల్ రాయుడు పాల్గొన్నారు. ప్రత్యేక విద్యా వాలంటీర్లను ఏర్పాటు చేసినందుకు గాను, ప్రధానోపాధ్యాయులు ఈశ్వరయ్య, చంద్రారెడ్డిలు హర్షం వ్యక్తంచేశారు. సహకరించిన హైదరాబాద్ డివిజన్ అధ్యక్షులు పెండ్యాల విజయ్‌కుమార్, క్లాస్మెట్ క్లబ్ వ్యవస్థాపకులు శ్రీవాసా రాఘవేందర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

విద్యా వాలంటీర్‌కు గౌరవ వేతనం ఇస్తున్న దృశ్యం

ఐక్యంగా ఉండి గ్రామాలాభివృద్ధికి బాటలు వేద్దాం!

● ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

వెల్దండ, ఆగస్టు25, ప్రభాతవార్త: ఐక్యతతో ఉందాం... గ్రామాలను అభివృద్ధి పరుద్దామని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. వెల్దండ మండల పరిధిలోని రాఘాయిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని నాగురావుపల్లి తాండలో రూ.5లక్షలతో సీసీ రోడ్డు రహదారి పనులు, రాఘాయిపల్లి గ్రామాభివృద్ధికి ప్రతి సంవత్సరం రూ.5 లక్షల చొప్పున 5 సంవత్సరాల్లో 25లక్షలు అందించి గ్రామాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పోచమ్మ ఆలయానికి రూ.2.50లక్షలు,ఆంజనేయస్వామి ఆలయానికి రూ.2.50, చెన్నకేశవస్వామి ఆలయానికి రూ.1లక్ష, ప్రహారికి కూడా నిధులు అందిస్తానన్నారు.పనులు నాణ్యవంతంగా చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు. అత్యావసర వైద్య సేవల నిమిత్తం మండల ప్రజలకు త్వరలో అంబులెన్స్‌ను అందిస్తానన్నారు. విద్య, వైద్య, ఉపాధే ప్రధాన లక్ష్యమని, మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చేందుకు తన శాయశక్తుల కృషి చేస్తానన్నారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపిటీసీ మోతిలాల్‌నాయక్, సర్పంచ్‌లు అచ్చాలు, బక్యనాయక్, సింగిల్‌విండో డైరెక్టర్ నాగులునాయక్, పారిశ్రామిక వేత్త వరప్రసాద్‌రెడ్డి, ఉప సర్పంచ్ రమేష్‌నాయక్, మల్లేష్, ఫౌండేషన్ సభ్యులు రమేష్‌నాయక్, మాజీ సర్పంచ్ రాంచంద్రయ్య, రాములు, కొండలుయాదవ్, గోపాల్‌రెడ్డి, గోపాల్‌నాయక్, బాల్‌లక్ష్మయ్య, చంద్రశేఖర్, చెన్నకేశవులు, జగన్,భీముడుతో పాటు తదితరులు ఉన్నారు.

సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేస్తున్న ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

అడ్డాకులలో ఇంటింటికి మొక్కల పంపిణీ

అడ్డాకుల. ఆగస్టు25. ప్రభాతవార్త: అడ్డాకులలో గురువారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఇంటింటికి మొక్కలు పంపిణీ చేసినట్లు పంచాయతీ కార్యదర్శి నాగేష్ ఒక ప్రకటనలో తెలిపారు. జామ, దానిమ్మ, గులాబీ, మామిడి, గోరింటాకు మొక్కలను పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు మంజుల, ఉప సర్పంచు శ్రీనివాస్ రెడ్డి, ఎంపిడిఓ మంజుల, ఎంపిఓ విజయకుమారి, ఆశ వర్కర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

వినాయక మండపాలకు అనుమతులు తప్పనిసరి: ఎస్ఐ

మాట్లాడుతున్న ఎస్ఐ రమేష్

కల్వకుర్తి, ఆగస్టు25, ప్రభాతవార్త: కల్వకుర్తి మున్సిపాలిటితో పాటు మండల కేంద్రంలోని ఆయా గ్రామాల్లో వినాయక విగ్రహాల ప్రతిష్టకు మండల నిర్వాహకులు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ రమేష్ తెలిపారు. మండపాల వద్ద డీజే సౌండ్లకు అనుమతులు లేవన్నారు. రోడ్లపై విగ్రహాలను ఏర్పాటు చేయరాదని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా ప్రజలకు ఇబ్బంది లేకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సంప్రదాయ పద్ధతిలో మాత్రమే పూజలు చేసుకోవాలని సూచించారు. అనుమతులు లేని మండపాల్లో విగ్రహాలను ఏర్పాటు చేస్తే ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామన్నారు. విద్యుత్ కనెక్షన్లు తీసుకునే క్రమంలో విద్యుత్ స్తంభాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రశాంత వాతావరణంలో గణపతి పూజలు, ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సూచించారు. మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వాహకులు తగు చర్యలు చేపట్టాలన్నారు. మండప నిర్వాహకులు అధికారులకు అందుబాటులో ఉండి ప్రశాంతమైన వాతావరణంలో పండుగలు నిర్వహించుకోవాలన్నారు.

కల్వకుర్తి మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి ధ్యాప ఆనంద్‌రెడ్డికి కేటాయించాలి

వెల్దండ, ఆగస్టు 25, ప్రభాతవార్త: కల్వకుర్తి నియోజకవర్గంలో తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఊపిరి పోసిన జెడ్పీటీసీ విజిత ఆనంద్‌రెడ్డి తెలంగాణ సాధించే వరకు అనేక పోరాటాలు చేపట్టారని, వారికి కల్వకుర్తిమార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కేటాయించాలని మాజీ ఎంపీటీసీ భీమయ్యగౌడ్, చెర్కూర్ ఉప సర్పంచ్ నర్సింహ్మ ముదిరాజ్‌లు పేర్కొన్నారు. గురువారం వెల్దండ మండల పరిధిలోని చెర్కూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీటీసీ భీమయ్యగౌడ్, చెర్కూర్ ఉప సర్పంచ్ నర్సింహ్మ ముదిరాజ్‌లు మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కొరకు నిరంతరం శ్రమించారని, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌గెలుపుకై కృషి చేశారన్నారు. ఆనంద్‌రెడ్డికి మార్కెట్ చైర్మన్ పదవిని కట్టబెడితే సమర్థుడికి పదవి ఇచ్చి గౌరవించినట్లు అవుతుందన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రేసులో సీఎం కేసీఆర్ వద్ద ధ్యాప ఆనంద్‌రెడ్డి పేరు పరిశీలనలో ఉన్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సత్యం, మైసయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పుట్టిన రోజు వేడుకలు

యెన్నం భూపతిరెడ్డికి కేక్ తినిపిస్తున్న దృశ్యం

వెల్దండ, ఆగస్టు 25, ప్రభాతవార్త: ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ జన్మదినోత్సవ వేడుకలు టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం ఈ సందర్భంగా మండల కేంద్రంలోని హైదరాబాద్-శ్రీశైలం జాతీయ ప్రధాన రహదారిపై గల ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో జన్మదినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేరుపై ఏర్పాటు చేసిన కేక్‌ను వెల్దండ మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఎంపీపీ విజయ జైపాల్‌నాయక్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ సంజీవ్‌కుమార్‌యాదవ్, మాజీ ఎంపీపీ జయప్రకాష్, జీయాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్యయాదవ్‌లు కట్ చేసి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా యెన్నం భూపతిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ నాయకత్వంలో కల్వకుర్తి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు అలకరించి నియోజకవర్గ అభివృద్ధితో పాటు మండల అభివృద్ధికి కృషి చేస్తానని కోరారు. రాబోవు రోజుల్లో ఎమ్మెల్యే మరిన్ని పదవులు అధిరోహించి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పర్చాలన్నారు. అదే విధంగా చెర్కూర్ గ్రామంలో టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఆనంద్‌రెడ్డి, సర్పంచ్‌లు దార్లకుమార్, భీరయ్య, రైతు కన్వీనర్ భాస్కర్‌రావు, ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య, నాయకులు అలీ, రాజుయాదవ్, జంగిలి యాదగిరి, రాధకిషన్‌గౌడ్, శంకర్,భీమయ్యగౌడ్, రమేష్‌గౌడ్,గజిని శ్రీను, వెంకటయ్య, మల్లయ్య, కృపానందం తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు దుస్తులు అందజేత

భిల్లాఘనపురం,ఆగస్టు 25 ప్రభాతవార్త: మండల కేంద్రంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పల్నాటి దీర్ఘాయువు సామాజిక కార్యకర్త కమ్మరి గోపి ఆధ్వర్యంలో 80 మంది విద్యార్థులకు యూనిఫార్మ్ వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జడ్పీటీసీ సామ్యానాయక్ మాట్లాడుతూ పల్నాటి దీర్ఘాయువు సామ

సీఎం సహాయ నిధి పేదల పాలిట వరం: ఎమ్మెల్సీ

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, ఆగస్టు 25, ప్రభాతవార్త: పేద ప్రజలు అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం అధునాతనమైన వసతులతో కూడిన కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజల పాలిటవరమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి పట్టణానికి చెందిన ప్రణీత్‌కుమార్‌కు మంజూరైన రూ.29.500లు, కడ్తాల్ పట్టణానికి చెందిన బాలయ్యకు మంజూరైన రూ.1లక్ష సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కసిరెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరప్రధాయినిగా నిలుస్తోందన్నారు. ప్రమాదాల్లో గాయపడ్డవారు, అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ వల్ల ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందారని, నిరుపేదలు ఎంతో ధైర్యంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ప్రాణాలతో జీవిస్తున్నారని ఆయన తెలిపారు. కడ్తాల్ మండలం గానుగుమర్ల తాండ గ్రామ పంచాయతీకి చెందిన లక్ష్మి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అదే తాండకు చెందిన యువకుడు ప్రమాదానికి గురి కావడంతో ఆ యువకుడిని పరామర్శించి తక్షణ ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో నాయకులు గోళి సురేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

బీటీ రోడ్డుకు మరమ్మత్తు పనులు చేపట్టాలని ఆచారి పాదయాత్ర

పాదయాత్ర చేపడుతున్న ఆచారి

కల్వకుర్తి, ఆగస్టు 25, ప్రభాతవార్త: ఎల్లికట్ట నుంచి వేపూర్ చౌరస్తా వరకు గల బీటీ రోడ్డుకు మరమ్మత్తు పనులు చేపట్టాలని జాతీయ మాజీ ఓబీసీ కమీషన్ సభ్యులు తల్లోజు ఆచారి ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టారు. గురువారం ఉదయం 8గంటలకు ఎల్లికట్ట నుంచి ప్రారంభమైన పాదయాత్ర తోటపల్లి, బెక్కర, వేపూర్ గ్రామాల మీదుగా కొనసాగింది. ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ అటల్ బీహార్ వాజ్‌పేయి ప్రధానిగా ఉన్న సమయంలో సుమారు 20 క్రితం ప్రధానమంత్రి సడక్ యోజన స్కీంలో ఏర్పాటు చేసిన బీటీ రోడ్డు పూర్తిగా దెబ్బతిని ప్రయాణానికి అధ్వాన్నంగా తయారైంది. రాష్ట్ర ప్రభుత్వం మరమ్మత్తులు చేపట్టకుండా పట్టించుకోకపోవడంతో ప్రయాణీకులు ప్రయాణం చేయలేక నరకయాతన పడుతున్నారని తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు ఎన్నిసార్లు ప్రజా ప్రతినిధులకు, అధికారులకు రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని విన్నవించిన పట్టించుకోకపోవడంతో బీజేపీ ఆధ్వర్యంలో పాదయాత్ర కార్యక్రమం చేపట్టామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బీటీ రోడ్డు పనులు చేపట్టకపోతే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఎల్లికట్టలో ప్రారంభమైన ఆచారి పాదయాత్ర రాత్రికి వేపూర్ చౌరస్తాలోబస చేస్తున్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కండె హరిప్రసాద్, కృష్ణగౌడ్, శేఖర్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, దుర్గప్రసాద్, నర్సిరెడ్డి, సురేందర్‌గౌడ్, వీరస్వామి, కిష్టారెడ్డి, నర్సింహ్మ, సుందర్, మధు, నరేష్, రాజరెడ్డి, శ్రీశైలం, చెన్నయ్య, అభిలాష్, మల్లేష్, వెంకటరమణారెడ్డి, అశోక్‌గౌడ్, పాపయ్య, రాజు, పరుశరాములు, ప్రశాంత్ సాయి తదితరులు ఉన్నారు.

గణేష్ పండుగను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

● జిల్లా ఇంచార్జ్ ఎస్పీ జె.రంజన్ రతన్ కుమార్

వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 25 ప్రభాతవార్త: గణేష్ పండుగను శాంతియుత వాతావరణంలో ఎవరికి ఇబ్బంది కలిగించకుండా జరుపుకోవాలని జిల్లా ఇన్చార్జ్ ఎస్పీ జె.రంజన్ రతన్ కుమార్ కోరారు. గణేష్ పండుగ నేపథ్యంలో 25వ తేదీ గురువారం రోజు వనపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయంలో శాంతి సంఘం సభ్యులు, ముస్లిం మత పెద్దలు, ఈద్గా కమిటీ, రాజకీయ పార్టీల ప్రతినిధులు, భజరంగ్ దళ్, విహెచ్‌పి లాంటి హిందూ సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈనెల 31వ తేదీన ప్రారంభమై, సెప్టెంబర్ కొనసాగే గణేష్ వేడుకలను నిర్విఘ్నంగా, ఘనంగా, గౌరవప్రదంగా జరుపుకోవాలన్నారు. భద్రతాపరంగా పోలీసులు పూర్తి స్థాయిలో సంసిద్ధంగా ఉన్నారు. గణేష్ నవరాత్రోత్సవాల ఏర్పాట్లు, నిర్వహణ, భద్రతకు సంబందించి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. గణేషన విగ్రహాల ప్రతిష్టపన విషయంలో నిర్వాహకులతో అందరు ఇన్స్పెక్టర్లు ముందుగానే ఏర్పాటై సమీక్షించాలన్నారు. గణేష్ నిమజ్జనం మొదలుకొని అంతా ముందుగానే ప్రణాళికా ప్రకారం జరగాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని కోరారు. అదే సమయంలో ఆయా ప్రాంతాల్లోని పౌరవిభాగాలతో సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించారు. మండపాలఏర్పాటు చేసుకునే వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. నిమజ్జనానికి వచ్చే వారితో మద్యాదగా ప్రవర్తించాలని క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించామన్నారు. శాంతి యుత సమావేశంలో జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డివనపర్తి అదనపు ఎస్పీ షాకీర్ హుస్సేన్, వనపర్తి డీఎస్పీ ఆనంద్‌రెడ్డి, డీసీఆర్బీ డీఎస్పీ మహేశ్వర్, డీఎసీఆర్బీ సీఐ శ్రీనివాసచారి, వనపర్తి పట్టణ ఎస్ యుగంధర్ రెడ్డి, రూరల్ ఎస్ చంద్రమోహన్, షీటీం ఎస్ఐ స్వాతి, కొత్తకోట ట్రాఫిక్ ఎస్ఐ, కొత్తకోట సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఆత్మకూరు ఎస్ఐ రత్నం, వనపర్తి సీఐ ప్రవీణ్ కుమార్, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

ప్రతి గ్రామంలో పర్యటించిన అధికారులు, ప్రజాప్రతినిధులు

శ్రీరంగాపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త: మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆరు గ్రామాలలో వజ్ర సంకల్పం బుధవారం నిర్వహించిన పల్లెనిద్ర కార్యక్రమంలో గురువారం ఉదయం జిల్లా స్థాయి, మండల స్థాయి, గ్రామ స్థాయి అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు ఆయా గ్రామాలలో ప్రతి వార్డులో తిరిగి సమస్యలను గుర్తించడం జరిగింది. మండల కేంద్రంలో జిల్లా మార్కెటింగ్ అధికారి స్వరణసింగ్ అధ్యక్షతన పట్టణ కేంద్రంలో ప్రధానంగా నీటి సమస్య, విద్యుత్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వాటి పరిష్కారం కోసం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా దృష్టికి తీసుకెళ్తామని త్వరితగతిన గుర్తించిన సమస్యలను పూర్తి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని అన్ని గ్రామాలలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు ఎంపీపీ ఆర్.గాయిత్రి పృథ్వీరాజ్, జడ్పీటీసీ రాజేంద్రప్రసాద్ యాదవ్, సర్పంచ్ వినీలారాణి, ఎంపీడీఓ ప్రసన్న కుమారి, తహసిల్దార్ అబ్రహంలింకన్, ఉపతహసిల్దార్‌గడ్డం శివకుమార్, ఎంపీఓ రాజు, సీనియర్ అసిస్టెంట్‌పరమేశ్వర్ రెడ్డి, కంబళాపూర్ సర్పంచ్ ఎద్దుల మంజుల రాజవర్ధన్ రెడ్డి, వెంకటాపూర్ సర్పంచ్ కురుమన్న, జానంపేట సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, నాగసానిపల్లి సర్పంచ్ ఆంజనేయులు నాయుడు, శ్రీరంగాపూర్ ఉపసర్పంచ్ చీర్ల శివకుమార్ సాగర్, పంచాయితీ కార్యదర్శి సహదేవుడు, ఎంపీటీసీ ఎల్లస్వామి, తదితరులు పాల్గొన్నారు.

కొత్త చెరువు అలుగు నీటి కొరకు లైనింగ్ కాల్వను నిర్మించాలి

పెబ్బేరు, ఆగస్టు 25 ప్రభాతవార్త: మండల పరిధిలోని శాఖాపూర్ వై గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా వచ్చిన జిల్లా అధికారి సుధాకర్‌రెడ్డి, పూర్ణచంద్రారెడ్డి, అధికారుల బృందానికి కొత్త చెరువు కింద అలుగు నీరు ద్వారా మునుగుతున్న పంటలను పరిశీలించాలని కోరగా వెంటనే మునుగుతున్న పంటలను అధికారుల బృందం అక్కడికి చేరుకొని పరిశీలించింది అని సర్పంచ్ రవి కుమార్ యాదవ్ తెలిపారు. ఆయకట్టు రైతులకు అలుగు వరద వల్ల పంటలు నీట మునిగి నష్టం జరుగుతున్నందున అలుగు కొరకు లైనింగ్‌ను నిర్మించాలని తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర అధ్యక్షుడు జక్కుల వెంకటయ్య ఆయకట్టు రైతులు రామిరెడ్డి, తెలుగు లక్ష్మి బాలరాజు, వీరేష్ తదితర రైతులు గ్రామస్తులు అందరు మునుగుతున్న పంటలను పరిశీలించారు. వెంటనే అక్కడే అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏటిగడ్డ శాఖాపూర్ సర్పంచ్ మేకల రవి కుమార్ యాదవ్, ఉపసర్పంచ్ తెలుగు ఎల్లయ్య, గ్రామ కార్యదర్శి శేఖర్ రెడ్డి, గ్రామ రైతు బంధు సమితి అధ్యక్షుడు మరటి రామకృష్ణ, పరమేష్ నాయి, మరటి మన్నెం నాయుడు, కొత్త చెరువు ఆయకట్టు రైతులు లక్ష్మి, రాంరెడ్డి, బాలరెడ్డి, వీరేశ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులు సోదర భావంతో పని చేయాలి

అమరచింత, ఆగస్టు 25 ప్రభాతవార్త: ఉద్యోగులు సోదర భావంతో పనిచేసి తాము పని చేస్తున్న ప్రాంతాల్లో ప్రజలు మన్నాలు పొందాలని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం అమరచింత ఎంపీడీఓ కార్యాలయంలో స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా జరిగిన ఆటల పోటీల్లో గెలుపొందిన ఆయా శాఖల ఉద్యోగులకు షీల్డ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలెన్నో ఇబ్బందులతో ఆయా శాఖల కార్యాలయాలకు వస్తారని వారిని గుర్తించి వారి సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు. ప్రభుత్వం ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి దానిలో ఉద్యోగులు కీలక ప్రాపోషిస్తారని అన్నారు. స్వతంత్ర్య భారత సర్ణోత్సవాలు తమ నియోజకవర్గంతో పాటు తెలంగాణ మొత్తంలో విజయవంతంగా కొనసాగాయని ఆయన అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

నాన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్ని వర్గాలకు అందిస్తా

● వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల

పాదయాత్రలో మాట్లాడుతున్న వైఎస్ షర్మిల

ఇటిక్యాల, ఆగస్టు 25 ప్రభాతవార్త: దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి ఆదుకున్నారని నాన్న ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకం అన్ని వర్గాల ప్రజలకు అందిస్తానని తెలంగాణ వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రజలకు వివరించారు. ప్రజా ప్రస్తావన పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా గురువారం 132వ రోజు బీచుపల్లి క్యాంపు నుండి బీచ్‌పల్లి మీదుగా కృష్ణానది బ్రిడ్జి మీద రంగాపురం వైపు షర్మిల పాదయాత్ర కొనసాగింది. ఉదయం 10.45 గం.లకు క్యాంప్ నుండి నాయకులు, కార్యకర్తలతో కలిసి తెలంగాణ వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పాదయాత్ర ప్రారంభించారు. ఈ పాదయాత్రకు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఆమె వెంట నడిచారు. బీచుపల్లి జాతీయ రహదారిపై గ్రామ మహిళలు ఆమెకు ఘన స్వాగతం పలికి పూలమాలతో ఘనంగా సత్కరించి సంఘీభావం తెలిపారు. అదేవిధంగా రోడ్డుకిరువైపులా ఉన్న వారిని పలకరిస్తూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పథకాలు మళ్లీ అందరికి అందాలంటే తెలంగాణ వైఎస్ఆర్ పార్టీనిగెలిపించిమరోసారా రాజన్న రాజ్యం తెచ్చుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. పాద యాత్ర ఇంచార్జి రామిరెడ్డి, వనపర్తి జిల్లా నాయకులు, పిఆర్ఓ శ్రీని వాస్ పాల్గొన్నారు. పాదయాత్ర సందర్భంగా కోదండపురం, ఇటి క్యాల ఎస్సైలుగోకారి, వెంకటస్వామి, పోలీసులుబందోబస్తు నిర్వహించారు.

పాతబస్తీలో అల్లర్లు పెట్టి చలికాచుకుంటున్న బిజేపీ, టీఆర్ఎస్..

పెబ్బేరు, ఆగస్టు 25 ప్రభాతవార్త: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మత పిచ్చి ప్రభుత్వమని హైదరాబాద్ పాతబస్తీలో అల్లర్లు పెట్టి అధికార బీజేపీ, టీఆర్ఎస్ పార్టీలు చలికాచుకుంటున్నాయని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. గురువారం ఆమె చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర పెబ్బేరు మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో షర్మిల బీజేపీ ప్రభుత్వం పై ఘాటు విమర్శలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయాలను చూస్తుంటే టాలా బాధ కలుగుతుందని అన్నారు. ప్రజల మధ్య చిచ్చు పెట్టి..ఆ చిచ్చులో చలి కాచుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణ మంచి రాష్ట్రం ఎన్నో మతాలకు, ఎన్నో సంప్రదాయాలకు నిలయమైన రాష్ట్రం అని ఇలా ప్రశాంతంగా ఉండడం బీజేపీ కి ఇష్టం లేదని అన్నారు. బీజేపీ ఒక మత పార్టీ..మత పిచ్చి ఉన్న పార్టీ అని మరోసారి రుజువు అయ్యిందని అన్నారు. ఒక ఎమ్మెల్యే స్థాయిలో ఉన్న వ్యక్తి మాట్లాడకూడనీ మాటలు విన్నాము అని, ఎమ్మెల్యే అంటే ఒక నియోజకవర్గ ప్రజల అందరికి ఎమ్మెల్యే అన్ని కులాల వారికి అన్ని మతాల వారికి ఎమ్మెల్యే రాజాసింగ్ మతాల మధ్య చిచ్చు పెట్టేలా మాట్లాడడం పరి కాదన్నారు. ఇప్పటికీ ఎమ్మెల్యే పై ఎటువంటి చర్యలు తీసుకున్నారు అని క్లారిటీ ఇవ్వలేదు అన్నారు. బీజేపీ సస్పెండ్ చేశాం అంటుంది..షోకాజ్ నోటీస్ ఇచ్చాం అంటుంది, సస్పెండ్ చేశాం అంటే క్లియర్ గా చెప్పాలి అని ఆమె కోరారు. షోకాజ్ నోటీస్ అంటే వివరణ ఇచ్చుకో అని చెప్తున్నారా స్పష్టం చేయాలన్నారు. గతంలో బండి సంజయ్ పై ఎటువంటి చర్యలు తీసుకోలేదు రాజాసింగ్ గతంలో కూడా వివాదాస్పద మాటలు మాట్లాడారు అని ముస్లిం మతాన్ని టార్గెట్ చేస్తూనే మాట్లాడారు. బీజేపీ కి ఓట్లు వేయకపోతే బుల్డోజర్ తో నాశనం చేస్తామని అన్నారు. గతంలో ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతోనే ఇలా వివాదాస్పదంగా మాట్లాడుతున్నారని అన్నారు. ఒక మతాన్ని సైడ్ తీసుకొని బీజేపీ ఒకవైపే ఎలా మాట్లాడుతుంది ఓల్డ్ సిటీలో మళ్లీ చిచ్చు పెడుతున్నారు అని అన్నారు. ఆ మంటలో చలి కాచుకుంటున్నారు. ఇదేనా బీజేపీకి చేతనైన రాజకీయంబీజేపీ ఎమ్మెల్యే నియోజకవర్గ అవసరాలను గురించి మాట్లాడాలి కానీ రాజాసింగ్ ఒక కమీడియన్, ఎమ్మెల్యే స్థాయి చేతకాకపోతే కమీడియన్‌గా ఉండండి గవర్నర్ ఈ అంశాన్ని చాలా సీరియస్‌గా తీసుకోవాలి అని అన్నారు. స్పీకర్ కూడా రాజాసింగ్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. పాతబస్తీ గొడవల్లో ముస్లింలను ఎక్కువగా అరెస్టు చేశారని కవిత లిక్కర్ వ్యాపారాన్ని దారి మళ్లించడానికి కేసీఆర్ ఈ అంశాన్ని రాజకీయంగా వాడుకుంటున్నారని విమర్శించారు. కాళేశ్వరం, మిషన్ భగీరథలో జరుగుతున్న అవినీతిని దారి మళ్లీంచేందుకు పాతబస్తీ అల్లర్లను వాడుకుంటున్నారని మండిపడ్డారు. రాజాసింగ్ వెనుక కేసీఆర్ ఉన్నాడు అని చర్చ జరుగుతుందని అన్నారు. డైవర్షన్ స్కీమ్ కింద రాజాసింగ్ ఎపిసోడ్ తీసుకొచ్చారని అనుమానం కలుగుతుందని అన్నారు. మతాల పేరు చెప్పి రాజకీయం చేయకండి, ప్రశాంతంగా ఉన్న తెలంగాణ ను రాజకీయంగా వాడకండి అని షర్మిల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించారు. ఈ సమావేశంలో పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ బూజుల వెంకటేశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర్ గౌడ్ తో పాటు పార్టీ యువ నాయకులు, వివిధ నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు

ప్రాథమిక విద్య తొలిమెట్టు ఎక్కేనా..?!

- విద్యార్థుల్లో సామర్థ్యాల పెంపునకు ప్రభుత్వ ప్రయత్నం
- చదవడం..రాయడమే తొలిమెట్టు ప్రధాన ధ్యేయం
- ప్రాథమిక స్థాయిలో భాష, గణితాల సామర్థ్యాల పెంపే లక్ష్యం

భూత్పూర్, ఆగస్టు25, ప్రభాతవార్త: కరోనా కారణంగా విద్యను విద్యార్థులు పూర్తిగా విస్మరించే స్థాయికి చేరుకోవడంతో విద్యార్థుల్లో కనీస సామర్థ్యాల పెంపునకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోంది. ఆన్‌లైన్ విద్యావిధానం వల్ల చదువులు తలలకెక్కక కుంటుపడింది. ఆన్‌లైన్ విద్యతో విద్యార్థుల సామర్థ్యాలు పూర్తిగా పడిపోయాయని, 75శాతం మంది విద్యార్థులు చదవలేని, రాయలేని స్థితికి చేరుకున్నారని నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే ద్వారా వెల్లడైంది. దీంతో ప్రాథమిక స్థాయిలో విద్యను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తొలిమెట్టును రూపొందించింది. ఇందులో భాగంగానే ఈ నెల 15నుంచి తొలిమెట్టు కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రాథమిక స్థాయిలో విద్యలో భాష, గణితాల సామర్థ్యాల పెంపే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అడుగేస్తోంది. విద్యార్థుల్లో చదవడం, రాయడమే ప్రధాన ధ్యేయంగా తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ఉపాధ్యాయులకు వీటిలో ప్రత్యేక శిక్షణ, తర్ఫీదు, మెలకువలనిచ్చేందుకు జిల్లాలోని ఉపాధ్యాయులకు మూడు విడతలుగా శిక్షణా కార్యక్రమాలనేర్పాటు చేసి తొలిమెట్టును విజయవంతం చేసేందుకు కృషి చేస్తోంది. పాఠశాల దశలో ప్రాథమిక విద్య విద్యార్థి జీవితానికి గట్టి పునాదిని వేస్తుంది కాబట్టి ప్రాథమిక విద్యకు ప్రభుత్వం గట్టి చర్యలు చేపడతో ందనే చెప్పాలి. జిల్లాలో మొత్తం 699పాఠశాలల్లో 43547మంది విద్యార్థులు చదువుతున్నారు. విద్యను బోధించేందుకు మొత్తం 1691మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు.

పీరియడ్ ప్లాన్ ప్రకారం తొలిమెట్టు బోధన : రవీందర్, జిల్లా విద్యా శాఖాధికారి...

విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలను పెంపొందించేందుకు తొలిమెట్టును రూపొందించారని, తొలిమెట్టు మండల స్థాయి నుంచి ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చాం. ఉపాధ్యాయులకు పీరియడ్ ప్లాన్, లెసన్‌ప్లాన్, ఇయర్లీ ప్లాన్ ఆధారంగా వారంలో ఐదు రోజులపాటు నేర్చిన పాఠాలను వారాంతంలో ఉపాధ్యాయులు పరీక్షల ద్వారా విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకుంటారు. విద్యలో వెనకబడినవారికి ప్రత్యేక శ్రద్ధవహించి వారికి తగిన శిక్షణనిస్తారు. ప్రతి మండలానికి ఓ నోడల్ అధికారిని నియమించాం.

తొలిమెట్టు విద్యార్థుల పాలిట గొప్పవరం : వెంకట్రాంరెడ్డి, అకాడెమిక్ మానిటరింగ్ ఆఫీసర్...

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ప్రాథమిక స్థాయిలో విద్యను పెంపొందించేందుకు ప్రవేశపెట్టిన తొలిమెట్టు విద్యార్థుల పాలిట గొప్పవరం. కరోనా కారణంగా పాఠశాలలు మూతపడి, ఆన్‌లైన్ బోధన అర్థం కాక పిల్లల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది. విద్యార్థుల్లో కనీస సామర్థ్యల పెరు గుదలకు తొలిమెట్టు ఎంతో ఉపయోగపడుతుంది.

మూల్యాంకనం పటిష్టంగా ఉండాలి : రవి చంచల, డిస్ట్రిక్ట్ మానిటరింగ్ పర్సన్...

ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొలిమెట్టు అనే బృహత్తర కార్యక్రమాన్ని ఈ విద్యా సంవత్సరం నుంచి అమలు చేస్తోంది. వారంలో ఐదు రోజుల పాటు విద్యార్థులకు నిర్వహించిన పాఠ్యాంశాలను వారాంతంలో నిర్వహించే పరీక్షల మూల్యాంకనం పకడ్బందీగా, పటిష్టంగా అమలు చేసినప్పుడే విద్యార్థుల్లో అసలు సామర్థ్యం బయటపడి ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది. ఒకటో తరగతిలో విద్యార్థులు నిమిషానికి కనీసం 20పదాలు, రెండో తరగతి విద్యార్థులు నిమిషానికి 25పదాలు, మూడో తరగతిలో విద్యార్థులు 30పదాలు, నాల్గో తరగతి విద్యార్థులు నిమిషానికి కనీసం 40పదాలు, ఐదో తరగతి విద్యార్థులు నిమిషానికి కనీసం 50పదాలు

అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

- జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్
- బాలానగర్‌లో కన్నుల పండువగా బోనాలు
- హాజరైన వివిధ పార్టీల నాయకులు

బోనాల పండగ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్

బాలానగర్, ఆగస్టు25 ప్రభాతవార్త: ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉంటూ, అందరిపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ తెలిపారు. గురువారం మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్ర మానికి మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, దేవరకద్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జిఎంఆర్, డిసిఎంఎస్ ఛైర్మన్ ప్రభాకర్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. పోతురాజుల విన్యాసాలతో ఘనంగా బోనాలను నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ బోనాల వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కుల, మతాలకతీతంగా బొనాల పండుగను అందరు కలిసి కట్టుగా బాలానగర్‌లో ఒక మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో పండగ జరుపుకోవడం ఎంతో శుభ పరిణామమని అన్నారు. సర్వమత సౌభ్రాతృత్వంతో ప్రతి ఒక్కరు ముందుకు సాగినప్పుడే సమాజం శోభిల్లుతుందని ఎర్రశేఖర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు తిరుపతి మాట్లాడుతూ అమ్మవారి దయతో బాలానగర్ మండలంలో సమృద్ధిగా వర్షాలు కురిపిస్తూ దేవత ఆశీస్సులతో ప్రజలందరు సుఖంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపిటిసి అభిమన్యురెడ్డి, సర్పంచ్ గోపి నాయక్, హరిసింగ్ నాయక్, బిచ్చునాయక్, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

నిడుగుర్తి పాఠశాల స్ఫూర్తిదాయకం

-జిల్లా విద్యాధికారి గోవిందరాజులు

ఉట్కూర్, ఆగస్టు25 ప్రభాతవార్త: ఉట్కూర్ మండల కేంద్రంలో ఎంపియుపిఎస్ నిడుగుర్తి పాఠశాలలో జిల్లా విద్యాశాఖాధికారి గోవిందరాజులు చేతుల మీదుగా విద్యార్థుల క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు చదువులతో పాటు శారీరక పెరుగుదల కూడా ఆవశ్యం అనే ఉద్దేశంతో వివిధ రకాల క్రీడా పరికరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో ఉయ్యాల, జారుడుబల్ల, బలన్సింగ్ టేబుల్, క్లైమేట్ జంపింగ్, షూట్ అండ్ స్కోరింగ్, హోప్‌స్కోచ్, రైట్ ఆఫ్ వే, వైకుంఠపాళి వంటి వివిధ రకాల క్రీడా సదుపాయాలు కల్పించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి అధ్యతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖాధికారి గోవిందరాజులు మాట్లాడుతూ నిడుగుర్తి పాఠశాల అటు విద్యా విషయక పరమైన విషయాలనే కాకుండా విద్యార్థులకు ప్రయోజనం కలిగించే ప్రతి అంశంలో కూడా మిగతా పాఠశాలలకు ఒక స్ఫూర్తిదాయక పాఠశాలగా నిలబడడం మనస్ఫూర్తిగా ప్రశంసించదగ్గ విషయం అన్నారు. ఈ స్ఫూర్తితో మరిన్ని పాఠశాలలు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. మాజీ జిల్లా విద్యాశాఖాధికారి లియాఖత్ మాట్లాడుతూ గతంలో నేను జిల్లా విద్యాశాఖాధికారిగా బాధ్యతలు తీస